Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారం

Catering
హరిక, హాసిని
కేటరింగ్ & కుకింగ్
All Function Catering (Veg) Order Taken
Ph: 8985488221, 9494322601
పెద్దగదిలి, సింహాగిరి కాలనీ, విశాఖపట్నం
ప్రోప్రైటర్
సంతోష్‌కుమార్ గారు

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 157 విశాఖపట్నం, 31 మార్చి 2024 ఆదివారం E-mail : vspnews@gmail.com,పేజీలు : 8 వెల : రూ.2.00

ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి



విశాఖపట్నం, (విశాఖ సమాచారం): సార్వత్రిక ఎన్నికల ప్రక్రియ నిర్వహణను సజావుగా, విజయవంతంగా నిర్వహించేందుకు తగిన ప్రణాళికలు రచించుకొని ముందుకు సాగాలని సమన్వయంతో వ్యవహరించాలని జిల్లా రెవెన్యూ అధికారి కె. మోహన్ జిల్లా అధికారులకు సూచించారు. జిల్లాలోని వివిధ నోడల్ అధికారులతో శనివారం ఉదయం కలెక్టరేట్ మీటింగ్ హాలులో ఆయన సమావేశం నిర్వహించారు. పలు అంశాలపై చర్చించారు. ఆయా నోడల్ అధికారుల సమన్వయంతో ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లు, తీసుకున్న చర్యలు గురించి అడిగి తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేన్ పవర్ మేనేజ్‌మెంట్, మెటీరియల్ మేనేజ్‌మెంట్, ఈవీఎంల మేనేజ్‌మెంట్ తదితర ప్రక్రియల్లో చురుగ్గా ఉండాలని, ముందస్తు చర్యలు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 04వ తేదీన తొలి విడత ర్యాండమైజేషన్ ప్రక్రియ జరుగుతుందని, 5,6,7వ తేదీల్లో సిబ్బంది కేటాయింపు కూడా జరుగుతుందని స్పష్టంచేశారు. ఏప్రిల్ 10, 12వ తేదీల్లో ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తయిన ఎన్నికల సిబ్బందికి తొలి విడత శిక్షణ కూడా మొదలవుతుందని వెల్లడించారు. ఈ మేరకు ఆయా నోడల్ అధికారుల సమక్షంలో చేయాల్సిన ఏర్పాట్లను పూర్తి చేయాలని సూచించారు. ఇదే క్రమంలో ఓటర్లను చైతన్యవంతం చేసేందుకు ఈ వారంలో అన్ని నియోజకవర్గాల వారినీ భాగస్వామ్యం చేస్తూ ఆర్.కె. బీచ్‌లో సుమారు పదివేల మందితో మాక్‌థాన్ నిర్వహించ తలపెట్టామని, ఈ మేరకు ఏర్పాట్లు జరుగుతున్నాయని సమావేశంలో భాగంగా డీఆర్వో స్పష్టంచేశారు. కలెక్టరేట్ కాంప్లెక్సులో ఎన్నికల ప్రక్రియ పర్యవేక్షణ

(మిగతా 2లో)

'అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం'

ఆంధ్రప్రదేశ్ ఎన్నికల ప్రచారంలో భాగంగా టీడీపీ అధినేత చంద్రబాబు కడప జిల్లాలో పర్యటించారు. ప్రొద్దుటూరు పుట్టపర్తి సర్కిల్‌లో రోడ్ షో నిర్వహించారు. జగన్ పాలనలో మీకు నష్టం కలిగితే టిడిపికి ఓటు వేయండని కోరారు. కడప ఎవరి సొత్తు కాదు. కడప ఇలాఖాలో టిడిపి జండా ఎగురుతుందని విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. వైసిపి మేమంతా సిద్ధం సభ జనానికి, ఉరోజు ప్రొద్దుటూరు ప్రజగళం మీటింగ్ జనానికి తేడా చూసుకోమన్నారు. రాయలసీమకు గుండెలాంటి కడప నుంచి జగన్‌కు నవాల్ విసిరారు చంద్రబాబు. గత ఐదేళ్ళలో రాయల సీమకు, కడపకు కనీసం పులివెందులకు ఏమన్నా చేశావా అని ప్రశ్నించారు. అలాగే తానుంటే కడప స్టీల్ ప్లాంట్ ప్రారంభం చేసేవాడినని చెప్పారు. సీమ అంటే తనకు సీళ్ళు, అభివృద్ధి, పరిశ్రమలని అదే జగన్‌కు సీమ అంటే ఫ్యాక్షన్ రాజకీయాలని విమర్శించారు.

పులివెందుల ప్రజలు సైతం జగన్‌ను నమ్మం అంటున్నారన్నారు. ప్రజల ట్రెండ్ మారిందని చెప్పారు. టిడిపి సభ్యులందరూ తన కుటుంబ సభ్యులని, వారిని నేను మర్చిపోతానా అన్నారు. మీ పోరాటాలకు శిరస్సు వంచి పాదాభివందనం చేస్తున్నానన్నారు. మీ రుణం తీర్చుకునే రోజు వస్తుంది.

(మిగతా 2లో)

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రదానం

న్యూ ఢిల్లీ : తెలుగు బిడ్డ, బహుభాషా కోవిదుడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు రాష్ట్రపతి ద్రౌపది ముర్ము భారత రత్న అవార్డును ప్రదానం చేశారు.

పీవీ నరసింహారావు కుమారుడు పీవీ ప్రభాకర్ రావు ఈ అవార్డును అందుకున్నారు. రాష్ట్రపతి భవన్‌లో భారత రత్న అవార్డు ప్రదానోత్సవం జరిగింది.

పీవీ ఫ్యామిలీతో పాటు నలుగురు ప్రముఖులు భారతరత్న

(మిగతా 2లో)

రాష్ట్ర ప్రయోజనాలను జగన్ తాకట్టు పెట్టారు: వైఎస్ షర్మిల

విజయవాడ: కాంగ్రెస్ పార్టీలో అభ్యర్థుల ఎంపిక ప్రజాస్వామ్యయుతంగా ఉంటుందని ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ప్రాంతీయ పార్టీల తరహాలో ఎంపిక జరగదని అన్నారు. విజయవాడలోని ఓ కన్వెన్షన్ సెంటర్‌లో జరిగిన కాంగ్రెస్ నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. వైకాపా, తెదేపా ప్రధాని మోదీకి బానిసలుగా మారాయని ఆరోపించారు. ప్రత్యేక హోదా, పోలవరం, ఇలా ఏ విషయంలోనూ ఏపీకి న్యాయం జరగలేదన్నారు. ఈ రెండు పార్టీలకు ఓటు వేస్తే భాజపాకు వేసినట్లేనన్నారు. ప్రత్యేక హోదా కోసం జగన్ ముకుమ్ముడి రాజీనామాలని చెప్పి డ్రామా చేశారని విమర్శించారు. 23 మంది వైకాపా ఎంపీలు ఒక్కరోజు కూడా హోదా గురించి మాట్లాడలేదన్నారు. రాష్ట్రాన్ని, ప్రజల ప్రయోజనాలను జగన్ తాకట్టు పెట్టారని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే పదేళ్ల ప్రత్యేక హోదా ఇస్తుందని, ఒక్కో మహిళకు ఏడాదికి రూ.లక్ష ఇచ్చేలా మహాలక్ష్మి

(మిగతా 2లో)

ఇంతవరకు అలాంటి నియామకమే లేదు

జనసేన పార్టీ తరపున ఇంతవరకు ఎన్నికల ఇన్చార్జి బాధ్యతలు ఎవరికీ అప్పగించలేదని, ఫేక్ వార్తలు వ్యాప్తి చేయొద్దని జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి కొణిదెల నాగబాబు స్పష్టం చేశారు. ఒకవేళ అలాంటి నియామకం ఏదైనా ఉంటే జనసేన పార్టీ అధికారిక సోషల్ మీడియా ఖాతా నుంచి, పవన్ కల్యాణ్ ధృవీకరణతో పోస్టు చేస్తామని స్పష్టం చేశారు. అంతవరకు ఎవరూ ఫేక్ వార్తలలో కూడిన అవాస్తవ పోస్టులను ప్రచురించవద్దని, ప్రచారం చేయవద్దని నాగబాబు పేర్కొన్నారు. అలాంటి ఫేక్ వార్తలతో కార్యకర్తల్లో గందరగోళం సృష్టించవద్దని మనవి అంటూ ట్వీట్ చేశారు.

గుత్తిలోకి ప్రవేశించిన 'మేమంతా సిద్ధం బస్సు యాత్ర'

అనంతపురం జిల్లా గుత్తిలోకి ప్రవేశించిన సీఎం జగన్ మేమంతా సిద్ధం బస్సు యాత్ర. ఈ యాత్రకు జిల్లా వైసిపి నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. 2024 ఎన్నికల్లో విజయం సాధించడమే లక్ష్యంగా పావులు కదుపుతోంది వైసీపీ. ఇందులో భాగంగా మేమంతా సిద్ధం సభతో జగన్ విపక్షాలపై విరుచుకుపడుతున్నారు. తమ ప్రభుత్వంలో ప్రజలకు అందించిన పథకాల గురించి చెప్పడమే కాకుండా గతంలో ప్రభుత్వం వేసింది ఏమీ లేదు అంటూ ఎద్దేవా చేస్తూ ముందుకు సాగుతున్నారు జగన్. 4వరోజు మేమంతా సిద్ధం సభలో భాగంగా ఉమ్మడి అనంతపురం జిల్లాలో జగన్ పర్యటించారు.

ఉదయం పత్తికొండ నుంచి ప్రారంభమైన యాత్ర గుంతకల్లు నియోజకవర్గం బసినేపల్లి మీదుగా అనంతపురం జిల్లాలోకి ఎంటర్ అయింది. గుత్తిలో జగన్ రోడ్ షో నిర్వహించారు. ఈ రోడ్ షోలో అడుగడుగునా ప్రజలు నీరాజనాలు పట్టారు. సీఎం జగన్‌ను చూసేందుకు ఉత్సాహం చూపించారు. మార్గం మధ్యలో అక్కడక్కడా బస్సును నిలుపుతూ అక్క చెల్లెమ్మలతో, అవ్వా తాతలతో ఆప్యాయంగా మాట్లాడుతూ ముందుకు సాగుతున్నారు వైసీపీ అధినేత సీఎం జగన్. తమ ప్రభుత్వ పాలనలో పంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. ఈ రోడ్ షో అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు. సభ అనంతరం రాత్రికి ధర్మవరం నియోజకవర్గం చేరుకొని సంజీవపురంలో బస చేశారు సీఎం జగన్.

గాయత్రీ విద్యా పరిషత్ కళాశాల అస్త్ర-2024

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): విశాఖపట్నంలోని గాయత్రి విద్యా పరిషత్ కళాశాల రుషికొండ బ్రాంచ్‌లో మేనేజ్‌మెంట్ విద్యార్థుల కోసం రెండు రోజుల జాతీయ స్థాయి అస్త్ర 2024 ఈవెంట్‌ను నిర్వహించారు.

జాతీయ స్థాయిలో 20 మేనేజ్‌మెంట్ కళాశాలల విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. అనేక నిర్వహణ సంబంధిత పోటీలను నిర్వహించింది.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ గిరీష్ దీక్షిత్ ఈఆర్ హాజరయ్యారు. ఎస్.ఎ.ఎస్ ఫార్మాస్యూటికల్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్‌లో ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మరియు SITE. రాష్ట్రపతి ముఖ్య అతిథిగా వచ్చారు. రీసెర్చ్ డైరెక్టర్ ఆచార్య పి.వి. మేనేజ్‌మెంట్ ఎడ్యుకేషన్‌లో అకడమిక్ ఎక్సలెన్స్‌ను ప్రోత్సహించడంలో ఇన్‌స్టిట్యూట్ యొక్క నిబద్ధతను శర్మ హైలైట్ చేశారు. ముఖ్య అతిథి తన సందేశంలో పరిశ్రమలో తన అనుభవాన్ని అందించారు మరియు విజయవంతమైన వ్యక్తిగా మారడానికి క్రమశిక్షణ మరియు మానసిక ఆరోగ్యం మరియు శాంతి యొక్క ప్రాముఖ్యతను హైలైట్ చేశారు.

గాయత్రీ విద్యా పరిషత్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఎస్.రజనీ మేనేజిమెంటు చదువుల ప్రాముఖ్యతను వివరిస్తూ మెగా ఈవెంట్‌లో పాల్గన్న విద్యార్థులను ఆశీర్వదించారు. ఎంబిఎ విభాగం అధిపతి ఆచార్య ఎస్. బోస్ తన ప్రకటనలో అస్త్రా 2024 లక్ష్యాలను మరియు ఈ సర్వసాధారణ యొక్క ప్రాముఖ్యతను వివరించారు.

ఈ కార్యక్రమంలో కొంతమంది కళాశాల విద్యార్థులు కూడా స్టాల్స్‌ను ఉంచారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు అవార్డులు అందజేసి వారిలో ఉత్సాహాన్ని నింపారు.

రెండు రోజుల జాతీయ స్థాయి మేనేజ్‌మెంట్ విద్యార్థి సదస్సులో ఆచార్య సోమరాజు జి, సెక్రటరీ, ఆచార్య పి.రాజగణపతి, ఎంఎస్.కామేశ్వర్‌రావు, బీబీవి విభాగాధిపతి ఆచార్య పీవీ మోహనీ, విభాగాధిపతి ఆచార్య జోగారావు, విభాగాధిపతి ఎం.హెచ్. ఆర్, మాస్ కమ్యూనికేషన్ ఆఫీసర్ పద్మా జడా. సాయి రూప్, స్టూడెంట్స్ డీన్, ఎగ్జామినేషన్స్ కంట్రోలర్ ఆచార్య మురళీ సోమేశ్వర్ రావు, విద్యార్థులు, ప్రెస్ మరియు మీడియా వారు పాల్గొని విజయవంతం చేసారు.

ఆత్మస్థైర్యంతో సాగితే విజయం సాకారం

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఆత్మస్థైర్యంతో యువత ముందుకు సాగితే విజయం సాకారం అవుతుందని ఏయూ పీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అన్నారు. ఏయూ టివిలవిన్ సభామందిరంలో జర్నలిజం విభాగం ఆధ్వర్యంలో డిప్లమా ఇన్ ఫోటోగ్రఫీ కోర్సును పూర్తిచేస్తున్న విద్యార్థుల ఫోటోగ్రఫీ ప్రదర్శనను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఆసక్తికి అనుగుణంగా నేటితరం యువత ముందుకు సాగుతున్నారన్నారు. ఫోటోగ్రఫీలో మెళకువలు నేర్చుకుని, ఒక వృత్తిగా ఎంపిక చేసుకుని ముందుకుసాగడం ఎంతో మంచి పరిణామమన్నారు. నేటితరం యువతకు నైపుణ్యాలే పెద్ద వనరుగా మారి సంపదను సృష్టిస్తున్నాయన్నారు. ఏయూలోని చిత్రకళా విభాగం, సంగీత విభాగం, మ్యూజిక్ స్టూడియో, ఆర్కిటెక్చర్, జియో ఇంజనీరింగ్, జర్నలిజం విభాగం వంటివి ఒక ప్రత్యేకతను నిలపుకుంటూ ముందుకు సాగుతున్నాయన్నారు. ఇటీవల ఏయూని సందర్శించిన నాక్ నిపుణుల బృందం సైతం ఈ విభాగాల ప్రగతిని ప్రత్యేకంగా ప్రశంసించారు. చిత్ర ప్రదర్శనలో విద్యార్థులు తీసిన ఛాయా చిత్రాలను ప్రత్యేకంగా తిలకించి అభినందించారు.

ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య ఏ. నరసింహారావు మాట్లాడుతూ ఏయూ విద్యార్థులు ప్రతిభావంతులన్నారు. ఫోటో గ్రఫీ, జర్నలిజం కోర్సులకు మంచి ఆదరణ ఉందన్నారు. విభాగంలో వనతులను మరింత పెంచుతామన్నారు. అధునాతన సాంకేతికతలతో విద్యార్థులకు తర్ఫీదును అందిస్తామన్నారు. యువతలో ప్రతిభను ప్రోత్సహిస్తామన్నారు.

కార్యక్రమంలో జర్నలిజం విభాగాధిపతి ఆచార్య సి.ఎం. వినయ కుమార్, బిఓఎస్ చైర్మన్ ఆచార్య

(మిగతా 2లో)

విలేఖరులు కావలెను
విశాఖపట్నం నుండి 33 ఏళ్లుగా
ప్రచురితమవుతున్న ఒక తెలుగు
దినపత్రికకు కాంట్రాక్టు పద్ధతిపై
విశాఖపట్నం, విజయనగరం, శ్రీకాకుళం,
తూర్పు మరియు పశ్చిమ గోదావరి జిల్లాలలో అన్ని
పట్టణములలోను కష్టపడి, సొంతంగా వార్తలు,
విశ్లేషణలు,వాయగలిగిన వారు
మీ బయోడేటాను
7013785256కు పంపగలరు.

(మొదటి పేజీ తరువాయిలు)

ఎన్నికల నిర్వహణ ప్రక్రియలో ప్రణాళికాయుతంగా వ్యవహరించాలి

నిమిత్తం ఏర్పాటు చేసిన అన్ని సెల్ అధికారులు అప్రమత్తంగా ఉంటూ ఎప్పటికప్పుడు నివేదికలు అందజేయాలని సూచించారు.

సమావేశంలో వివిధ విభాగాల నోడల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు తదితరులు పాల్గొన్నారు.

'అధికారంలోకి వస్తే మహిళలకు ఉచిత బస్సు పూర్తి'

ఖచ్చితంగా తీర్చుకుంటానన్నారు. కడపలో స్టీల్ ఫ్యాక్టరీ వచ్చి ఉంటే జిల్లాలో అనేకమందికి ఉపాధి దొరికేదని చెప్పారు. అనంతపురానికి కియాను తీసుకొచ్చాను అది నా బ్రాండ్ అని పేర్కొన్నారు. శంకుస్థాపన చేసిన దానికి మళ్ళీ శంకుస్థాపన చేయడం జగన్ బ్రాండ్ అంటూ ఎద్దేవ చేశారు. కొనసీమలో కొబ్బరి చెట్లే వస్తుంది కాని సీమలో ఆరటి, చీని పండుతుందని వివరించారు. పోలవరం పూర్తిచేయడం తన కల అన్నారు చంద్రబాబు.

ఈబడేళ్ళు నేను అధికారంలో ఉండి ఉంటే బనగానపల్లికి కృష్ణ నీరు తెచ్చే వాడినన్నారు. రాయలసీమ గురించి మాట్లాడే అర్హత ముఖ్యమంత్రి జగన్‌కు లేదన్నారు. రాష్ట్రంలో గంజాయి, డ్రగ్స్ ఎక్కువైపోయాయన్నారు. వాటిని నియంత్రించడంలో ప్రభుత్వం విఫలం అయిందని ఆరోపించారు. తాను అధికారంలోకి వచ్చిన 100రోజులలో గంజాయి అమ్మేవాడిని భూమిపై ఉంచనని తెలిపారు. హైటెక్ సిటీని అవుటర్ రింగ్ రోడ్డుని ఎయిర్ పోర్టుని నిర్మించి దేశంలోనే అగ్రగామి సిటీగా హైదరాబాద్ తయారు చేశానని చెప్పారు. తనది విజన్ అయితే జగన్ ది పాయిజన్ అని సంచలన వ్యాఖ్యలు చేశారు.

చంద్రబాబు హామీలు

ఆడబిడ్డ నిధి కింద ఎంతమంది పిల్లలు ఉంటే అందరికీ రూ. 1500 చొప్పున ఇస్తానన్నారు. తల్లికి వందనం పేరుతో రూ. 15000 చొప్పున ఎంతమంది ఉంటే అంతమందికి డబ్బులు ఇస్తానని హామీ ఇచ్చారు. దీపం పథకం కింద సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితంగా ఇస్తానన్నారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పిస్తానంటున్నారు. ప్రతి ఒక్క రైతుకు ఏడాదికి రూ. 20వేల రూపాయలు, బిందు సేద్యానికి నిధులు కేటాయిస్తానన్నారు. నిరుద్యోగ భృతి కింద రూ. 3000 ఇస్తానన్నారు. అధికారంలోకి వచ్చిన వెంటనే మెగా డీఎస్సీ నిర్వహిస్తామన్నారు. వర్క్ ఫ్రం హోం కింద ఉద్యోగాలు తీసుకొస్తానన్నారు. రాష్ట్రాన్ని ప్రపంచానికి అనుసంధానం చేస్తానని తెలిపారు. ఇంటింటికి నీటిని అందించడమే కాకుండా వృద్ధాప్య పెన్షన్ రూ.4000 ఇస్తాను అన్నారు.

మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారతరత్న అవార్డు ప్రదానం

అందుకున్నారు. పీవీ ప్రభాకర్ రావు, కర్ణాల్ కాకూర్, స్వామినా థన్, చరణ్ సింగ్ కుటుంబ సభ్యులు ఈ అవార్డు అందుకున్నారు.

రాష్ట్ర ప్రయోజనాలను జగన్ తాకట్టు పెట్టారు: వైఎస్ షర్మిల

పథకం అమలు చేస్తామన్నారు. రైతులకు రూ.2లక్షల రుణమాఫీ, స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేస్తూ పెట్టుబడిపై 50శాతం అధికంగా మద్దతు ధర ఇచ్చే పథకం అమలు చేస్తామని హామీ ఇచ్చారు. వృద్ధులకు నెలకు రూ.4 వేలు పింఛను ఇస్తామని ప్రకటించారు.

ఆత్మస్థైర్యంతో సాగితే విజయం సాకారం

డి.వి.ఆర్ మూర్తి, ఆచార్య చల్ల రామకృష్ణ, రవి కుమార్ తదితరులు ప్రసంగించారు. కార్యక్రమంలో విభాగ విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

ప్రకృతి, ప్రజలు, సమాజంలో కనిపించే వివిన్న సన్నివేశాలు విద్యార్థులు ఎంతో శ్రమకోర్చి తమ కెమెరాలలో బంధించారు. వీటితో ఏర్పాటు చేసిన ప్రదర్శన ఎంతగానో ఆకట్టుకుంది. విద్యార్థుల ప్రతిభకు నిదర్శనంగా ఇవి నిలచాయి. ఈ సందర్భంగా అతిథులను సత్కరించి, జ్ఞాపికలు బహూకరించారు. ఈ ప్రదర్శన ఆదివారం కూడా కొనసాగుతుంది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నగర ప్రజలకు ఉచిత ప్రవేశం కల్పిస్తారు.

ఆధ్యాత్మికంగా తెలుగు నూతన సంవత్సర స్వాగతం

అమ్మతాపురం, (విశాఖ సమాచారం): శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది నుండి శ్రీ రామ నవమి వరకు తొమ్మిది రోజులు దేవాలయాలలో వసంత నవరాత్రులు జరుపుకోవాలని "సమరసత సేవా ఫౌండేషన్" యలమంచిలి సబ్ డివిజన్ ధర్మ ప్రచారకులు కొల్లి అప్పారావు అన్నారు.ఈ సందర్భంగా శనివారం నాడు ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ శతాబ్దాల కాలం నుండి పూజలందుకుంటున్న కొండకర్ల ఎల్లారమ్మ పేరంటాలమ్మవారి భక్తులు మాలలు ధరించి 41 రోజులు దీక్ష ఉగాదితో పూర్తి అవుతుందని, ఆరోజు అంగరంగ వైభవంగా జాతర జరుగుతుందని తెలిపారు. దీక్షాధారణ భక్తులతో సమావేశమయ్యారు.

భారతీయ కాలగమన ప్రకారం ఉగాది నుండి సంవత్సరం ప్రారంభమవుతుందని, ఆ రోజు ప్రతి దేవాలయం ముందు,ప్రతి ఇంటి ముందూ ముగ్గులలో ధర్మ ధ్వజం లో నూతన సంవత్సరానికి స్వాగతం పలకాలన్నారు. ఉగాది నుండి శ్రీ రామనవమి వరకు తొమ్మిది రోజులు ప్రతిరోజూ సాయంత్రం భజన, సామూహిక హారతి, హనుమాన్ చాలీసా, విష్ణు సహస్రనామ పారాయణం, సత్సంగం ఇలా రోజుకొక కార్యక్రమాలు నిర్వహించుకుని చివరిరోజు శ్రీ సీతారాముల కళ్యాణం జరుపుకోవాలన్నారు. మండల కన్వీనర్ గుడివాడ రమణ, నట్టే నర్సింగరావు, కొలిబిల్లి నారాయణరావు, వసువులేటి కృష్ణారావు, గుడివాడ శేఖర్, నట్టే గాంధీ, ప్రశాద్, గోవింద తదితరులు పాల్గొన్నారు.

ప్రశాంతంగా, సమర్థవంతంగా ఎన్నికల నిర్వహనే లక్ష్యం

పార్వతిపురం, (విశాఖ సమాచారం): రానున్న సార్వత్రిక ఎన్నికలు ప్రశాంతంగా, సమర్థవంతంగా నిర్వహించాలన్నదే లక్ష్యంగా అవసరమైన శిక్షణను అందించాలని జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ అన్నారు. ఇ వి ఎమ్ గోదాను వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో శనివారం తనిఖి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సాధారణ ఎన్నికలు సమర్థవంతంగా, పటిష్టంగా నిర్వహించేలా ప్రతి నియోజక వర్గంలో ఈ వి ఎమ్, వివి ప్యాట్ లపై శిక్షణ అందించనున్నామని అన్నారు. దీని కొరకు నియోజక వర్గ స్థాయిలో ఆయ ఈ వి ఎమ్ ల చొప్పున అందించనున్నామని తెలిపారు. ఈవిఎమ్ లపై ఎటువంటి సందేహాలు ఉన్నా వాటిని నివృత్తి చేసి ఎన్నికలు సాఫీ గా జరిగే విధంగా చర్యలు చేపడుతున్నట్లు స్పష్టం చేశారు. ఈవిఎమ్‌లలో శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకొని స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహణకు అందరూ సహకారం అందించాలి కోరారు. ప్రతి ఒక్కరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు.

కంట్రోల్ రూమ్ పనితీరు పరిశీలన.

జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన కంట్రోల్ రూమ్ పనితీరు, నిఘాను జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా వెబ్ కాస్టింగ్ ద్వారా ఆంధ్ర - ఒడిస్సా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టుల వద్ద వాహనాల తనిఖీలను పరిశీలించారు. జి పి ఎస్ సిస్టం తో ప్లయింగ్ స్క్వాడ్ బృందాల వాహనాలు ఉన్న ప్రదేశాల పర్యవేక్షణను, ప్రసార మాధ్యమాలు ద్వారా సోషల్ మీడియాలో ప్రసారమౌతున్న కార్యక్రమాల్లో యాడ్ వర్స వార్తలపై నిఘా, సి - విజల్ ఫిర్యాదుల నమోదు, తదితర అంశాలపై కూలంకుంగా పరిశీలించారు. ఎన్నికల విధుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఎస్ ఎస్ శోభిక, కంట్రోల్ రూం ఇన్ ఛార్జ్ అధికారి, ఎస్డిసి ఆర్ వి సూర్యనారాయణ, టిడిసి, లోక్ సత్తా, కె ఎస్ ఏ రాజకీయ పార్టీ ప్రతినిధులు జ .వెంకట నాయుడు, కె. పాపా రావు, పి.శ్రీనివాస్ రావు, ఇన్ఫ్రా డి ఆర్ ఓ జి.కేశవ నాయుడు, తాసిల్దార్ కె.ఆనందరావు, డిప్యూటీ తాసిల్దార్ వెంకట రమణ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ వి.రామ కృష్ణ, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పంచాంగం

ఆదివారం 31-03-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం, శిశిర ఋతువు
ఫాల్గుణమాసం

తిథి : బ. షష్ఠి సా. 05.12
నక్షత్రం : జ్యేష్ఠ రా. 08.12
వర్జ్యం : రా. 03.10 ల 04.45

భాదితులను పరామర్శించిన ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ

చిడికాడ, (విశాఖ సమాచారం): చిడికాడ మండలం శిరిజాలలో గొంపన కల్లాలకు చెందిన 15 మంది రైతుల పాకలు విద్యుత్ సర్క్యూట్‌తో శుక్రవారం దగ్ధం అయ్యాయి. పాకలలోని వస్తువులన్నీ కాలి బూడిదయ్యాయి. చీడవరం అగ్నిమాపక శకటం, సిబ్బంది మంటలను ఆదుపు చేసారు. 55 బస్తాల ధాన్యం దగ్ధం అయినట్లు రైతులు ఆవేదన వ్యక్తం చేసారు. ఘటనా స్థలానికి మాడుగుల వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అనురాధ చేరుకొని బాధితులను పరామర్శించారు. బాధితులను ఆదుకుంటామని ఆమె అన్నారు.

అగ్నిప్రమాద బాధితుడికి అండగా నిలిచిన ఎమ్మెల్యే ధర్మశ్రీ

చిడికాడ, (విశాఖ సమాచారం): బుచ్చయ్యపేట మండలం చిన అప్పన్నపాలెం గ్రామంలో శనివారం జరిగిన అగ్ని ప్రమాదంలో టొండా గణేష్‌కి చెందిన మూడు ఆవులు రెండు పెయ్యలు కాలిపోయాయి. విషయం తెలుసుకున్న ప్రభుత్వ విప్ ధర్మశ్రీ ఘటనా స్థలానికి చేరుకొని బాధితులను పరామర్శించారు. బాధితుడికి జరిగిన నష్టాన్ని ప్రభుత్వం ద్వారా అందించడు కృషి చేస్తానన్నారు. తక్షణ సాయం క్రింద ఎమ్మెల్యే ధర్మశ్రీ రూ. 20 వేలు అందించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామన్నారు.

బ్రాహ్మణ సమాజ అభ్యున్నతికి ఆర్‌వీవీ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): బ్రాహ్మణులకు సీట్లు ఇవ్వడంలో రాజకీయ పార్టీలు నిర్లక్ష్యం వహిస్తున్నాయని రాష్ట్రీయ విప్ర వారధి (ఆర్‌వీవీ) చైర్మన్ నూకల సూర్య ప్రకాష్ ఆవేదన వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో ఆసెంబ్లీ, లోక్‌సభకు బ్రాహ్మణులను పోటీకి పెట్టడానికి ఇంకా సమయం ఉందన్నారు. జనాభా నిష్పత్తి ప్రకారం సీట్లు కేటాయించాలని డిమాండ్ చేశారు. రాజకీయ పార్టీలు పునరాలోచించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఒకవేళ ఇప్పటికీ స్పందించకుంటే "నోటా" కి ఓటేయమని పిలుపునిస్తామని హెచ్చరించారు. సామూహికంగా బ్రాహ్మణులు అన్ని నియోజకవర్గాల్లో స్వతంత్ర అభ్యర్థులుగా పోటీకి కూడా వెనకాడబోమన్నారు. ప్రజాస్వామ్య ప్రక్రియలో చురుకైన పాత్ర కోసం సంఘంలోని సభ్యులకు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. రాష్ట్రీయ విప్ర వారధి బ్రాహ్మణ సంఘాల, రాజకీయ పార్టీల మధ్య ఉన్న అంతరాన్ని తగ్గిస్తుందన్నారు. చట్టసభలు నుండి రాజ్యాంగ వ్యవస్థల్లో ప్రాతినిధ్యం సాధన దిశగా పనిచేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు.

రాష్ట్రీయ విప్ర వారధి (ఆర్‌వీవీ), బ్రాహ్మణ సమాజం అభ్యున్నతి, పురోగతికి అంకితమైన వేదిక అన్నారు. మా సామాజిక వర్గం ఎదుర్కొంటున్న సామాజిక, ఆర్థిక, రాజకీయ సవాళ్లను పరిష్కరించడం, సాధికారత పెంపొందించడం లక్ష్యమన్నారు. సమన్వయను పరిష్కరించడానికి, బ్రాహ్మణ సమాజం శ్రేయస్సు కోసం ఆర్‌వీవీ ఒక గొడుగులా పని చేస్తుందన్నారు. ఇది లాభాపేక్ష లేని సంస్థ అన్నారు. ఇది వివిధ బ్రాహ్మణ సంఘాలతో కూడిన సామూహిక గళంగా పని చేయాలని లక్ష్యంగా పెట్టుకుందన్నారు. శతాబ్దాలుగా కోల్పోయిన వైభవాన్ని తిరిగి పొందేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామన్నారు.

ఇటీవల పూజారులపై జరుగుతున్న దాడులు దురదృష్టకరమన్నారు. రాజకీయ పార్టీలు తమ నాయకులకు ఈ విషయంపై హితబోధ చేసి వారిని అదుపు చేయాలన్నారు. ఇటువంటి దాడులు ఆందోళనకర ధోరణిని సూచిస్తున్నాయన్నారు. వ్యక్తులు తమ రాజకీయ నాయకుల దృష్టిని ఆకర్షించడానికి ఇటువంటి హింసను ఆశ్రయిస్తారని పేర్కొన్నారు. భవిష్యత్తులో ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా రాజకీయ పార్టీలు ఒక బలమైన అంతర్గత యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలన్నారు. రాజకీయ వ్యవస్థ నమగ్రతను కాపాడుకోవాలంటే అర్హతల ఆధారంగా పార్టీ అభ్యర్థుల ఎంపిక అత్యవసరమన్నారు. అర్చక, పురోహిత, బ్రాహ్మణ సంఘంపై ఏదైనా దాడి జరిగితే అది హిందూ సమాజంపై జరిగిన దాడిగా భావించాల్సి ఉంటుందన్నారు. సమాజంలోని అన్ని వర్గాలకు ఉన్నట్లే బ్రాహ్మణ సామాజిక వర్గానికి కూడా హక్కులు, గౌరవాన్ని కాపాడటంలో ఐక్యత, అప్రమత్తత కోసం పిలుపునిస్తున్నామన్నారు.

పీటి సాధన కోసం "రాష్ట్రీయ విప్ర వారధి" అన్ని రంగాలలో పనిచేస్తుంది అని అన్నారు నూకల సూర్య ప్రకాశరావు.

వాల్తేర్ డివిజన్ స్క్రాప్ డిస్పోజల్‌లో కొత్త రికార్డును నెలకొల్పింది

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): ఈస్ట్ కోస్ట్ రైల్వే యొక్క వాల్తేర్ డివిజన్ జీరో స్క్రాప్ స్థితిని సాధించడానికి మరియు ఈ ఆర్థిక సంవత్సరంలో ఆల్-టైమ్ హై స్క్రాప్ సేల్ రికార్డును నెలకొల్పడానికి స్క్రాప్ అన్ మిషన్ మోడ్ నుండి సిస్టమ్‌ను శుభ్ర పరచడానికి సిద్ధంగా ఉంది.

మెచ్చుకోదగ్గ ఫీట్‌లో, ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో స్క్రాప్ అమ్మకాలలో ఈ విభాగం రూ. 161.53 కోట్లను నమోదు చేసింది, ఇది అంతకుముందు సంవత్సరం ఆర్జన అయిన రూ. రూ. 94.42 కోట్లు. ఈ విజయం 2020-21లో ముసుపటి ఆర్థిక ఆదాయమైన రూ. 119.81 కోట్లను అధిగమించింది, సమర్థవంతమైన వనరుల నిర్వహణ మరియు ఆదాయ ఉత్పత్తికి డివిజన్ యొక్క నిబద్ధతను ప్రదర్శిస్తుంది.

2023-24 ఆర్థిక సంవత్సరంలో ఇనుము, స్క్రాప్ స్లీపర్‌ల వంటి ఫెరస్ రహిత వస్తువులు మరియు విడుదల చేసిన & భండించబడిన వస్తువులతో సహా మొత్తం 2817.4 మెట్రిక్ టన్నుల స్క్రాప్‌లు ఇ-వేలంలో విజయవంతంగా విక్రయించబడ్డాయి. ముఖ్యంగా, ఇందులో 80 వ్యాగన్‌లు, 103 కోచ్‌లు, 35 లోకోమోటివ్‌లు ఇతర విడుదల చేసిన మెటీరియల్‌ల విక్రయాలు ఉన్నాయి. 57 వ్యాగన్‌లు, 5 కోచ్‌లు మరియు 22 లోకోమోటివ్‌లను కలిగి ఉన్న మునుపటి ఆర్థిక సంవత్సరంలో పోల్చితే అమ్మకాలలో ఈ గణనీయమైన పెరుగుదల, వనరులను ఆప్టిమైజ్ చేయడంలో మరియు పూహాత్మక స్క్రాప్ నిర్వహణ ద్వారా ఆదాయాన్ని పెంచుకోవడంలో డివిజన్ యొక్క అంకితభావాన్ని ప్రదర్శిస్తుంది.

ఈ ప్రయత్నంలో పాల్గొన్న మెటీరియల్ మేనేజ్‌మెంట్, సివిల్ ఇంజనీరింగ్, మెకానికల్, క్యారేజ్ & వ్యాగన్, లోకో షెడ్‌లు, సైనాల్స్ మరియు ఇతర విభాగాల బృందాన్ని అభినందిస్తూ, డివిజనల్ రైల్వే మేనేజర్-వాల్తెయిర్, సౌరభ్ ప్రసాద్ స్క్రాప్ పారవేయడం యొక్క ప్రాముఖ్యతను ఒక కీలకమైన చర్యగా నొక్కి చెప్పారు. ఆదాయాన్ని ఆర్జించడంతో పాటు, స్క్రాప్ పారవేయడం పల్ల వర్క్‌సంగ్ ప్రాంగణాన్ని చక్కగా మరియు చక్కగా నిర్వహించడానికి, తద్వారా భద్రతా ప్రమాణాలు పెరుగుతాయని ఆయన హైలైట్ చేశారు. డిఆర్ఎం వనరులను సమర్థవంతంగా వినియోగించుకోవడానికి మరియు స్క్రాప్ మెటీరియల్‌లను సురక్షితంగా పారవేయడానికి డివిజన్ యొక్క నిబద్ధతను పునరుద్ఘాటించింది.

వాల్తేర్ డివిజన్ విడుదలైన మరియు ఉపయోగించని పదార్థాలను మిషన్ మోడ్‌లో పారవేసేందుకు చురుకైన విధానాన్ని తీసుకుంది, దీని ఫలితంగా రాబడి ఉత్పత్తి మాత్రమే కాకుండా మెరుగైన వినియోగానికి వీలువైన స్థలం కూడా అందుబాటులోకి వచ్చింది. స్క్రాప్ పారవేయడం అనేది డివిజన్‌కు స్థిరంగా ఒక ప్రాధాన్యత ప్రాంతంగా ఉంది, సకైన ఫలితాలను నిర్దారించడానికి అత్యధిక స్థాయిలో నిశితంగా పర్యవేక్షించి బడుతుంది.

ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనల పై ఫిర్యాదులు స్వీకరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారం): రాష్ట్రంలో జరగబోతున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై ఫిర్యాదులు స్వీకరించబడునని విశాఖ తూర్పు అసెంబ్లీ నియోజకవర్గం నోడల్ ఆఫీసర్ (ఎం.ని.సి) మరియు జివిఎంసి జోన్-3 జోనల్ కమిషనర్ జె.విజయలక్ష్మి శనివారం పత్రికా ప్రకటన ద్వారా తెలియజేశారు.

విశాఖపట్నం తూర్పు అసెంబ్లీ నియోజకవర్గమునకు సంబంధించి ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘనలపై జోన్ 3 కార్యాలయంలో ప్రత్యేకంగా కాల్ సెంటర్‌ను ఏర్పాటు చేయడమైనదని, సంబంధిత ఫిర్యాదుల కొరకు 0891-2746314, 9154405435, 9154405462 నెంబర్‌లకు ఫోన్ చేయవచ్చునని, ఈ కాల్ సెంటర్ నందు 24 గంటలు ఫిర్యాదులు స్వీకరించబడునని అమె తెలిపారు.

ఉమ్మడి అభ్యర్థిగా కిళ్లు రమేష్ నాయుడు



పాడేరు, (విశాఖ సమాచారం): బీజేపీ టీడీపి జనసేన ఉమ్మడి పాడేరు అభ్యర్థి కిళ్లు వెంకట రమేష్ నాయుడు విజయం సాధించడం ఖాయమని బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి షేనుమాక రవికుమార్ అన్నారు. పాడేరులో శనివారం కిళ్లు రమేష్ నాయుడును బీజేపీ మైనారిటీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి జల్లా మైనారిటీ మోర్చా అధ్యక్షుడు పాపిటి రాజు, బీజేపీ జల్లా ప్రధాన కార్యదర్శి పల్లా రామకృష్ణ, బీజేపీ పాడేరు మండల అధ్యక్షుడు పాంగి రవిచంద్ర తదితరులు మర్యాద పూర్వకంగా కలసి అభినందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ డి ఏ అభ్యర్థులు విజయానికి పూర్తి సమయం ఇచ్చి అరకు పార్లమెంట్ అభ్యర్థి కొత్తవల్లి గీత, పాడేరు అసెంబ్లీ అభ్యర్థి కిళ్లు రమేష్ నాయుడుల విజయం ఖాయమని వారు ధీమా వ్యక్తం చేశారు.

విశాఖ సమాచారమ్

ఆదివారం 31-03-2024

వరమా? శాపమా?

కోన్నాళ్ల కిందట ఓ తెలుగు సినిమాలో బ్రహ్మానందం క్యారెక్టర్‌కు దేవుడు ప్రత్యక్షమయి ఏం కావాలో కోరుకోమంటారు. ఎదుటి వారు మనసులో ఏమనుకున్నా తనకు వినిపించేలా వరమివ్వండి అని కోరుకుంటాడు బ్రహ్మానందం. మొదట్లో ఒకరిద్దరు అనుకున్నవి తెలుసుకుని బాగానే ఉందనుకుంటాడు. కానీ రాను రాను తన గురించి తన కుటుంబసభ్యులు, మిత్రులు సహా అందరూ మనసులో అనుకుంటున్న మాటలు విని మానసికంగా కుంగి పోతాడు. తనకీ వరం వద్దు మహాప్రభో అని దేవుడికి దగ్గరకు పోతాడు. దర్శకుడు ఈ సీన్‌ను కామెడీగా వాడుకుని ఉంటారేమో కానీ లోతైన అర్థం ఉంది. అందరి విషయాలు సీక్రెట్‌గా తెలుసుకుంటే ఆ తెలుసుకున్న వాడికే మనశ్శాంతి ఉండదు. ఆ తెలిసిన వివరాలతో తీసుకునే చర్యలతో సర్వం కోల్పోతారు. ఇప్పుడు తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసులో జరుగుతోంది అచ్చంగా అదే. ఆ ఫోన్ ట్యాపింగ్ ఎవరి కోసమో ఎందుకోసమో అందరికీ తెలుసు. కానీ అన్నీ తెలుసుకుని సర్వం కోల్పోయారు. ఇప్పుడు చింతించినా ప్రయోజనం లేదు. ఎందుకంటే చేతులు కాలిపోయాయి.

సర్వం కోల్పోయిన కేసీఆర్

తెలంగాణలో ఫోన్ ట్యాపింగ్ కేసు ఇప్పుడు సంచలనం. ఫోన్ ట్యాపింగ్ బాధితుడే ముఖ్యమంత్రి కావడంతో ఆ మూలాల్ని బయటకు తెచ్చేందుకు ఆయన ప్రయత్నిస్తాడు. బాధ్యులని చట్ట ప్రకారం శిక్షిస్తారా లేదా అన్నది తర్వాత కానీ ప్రజల ముందు మాత్రం పెడతారు. ప్రజాస్వామ్యంలో ప్రజలే అంతిమ నిర్ణేతలు. ఏం జరిగిందో ప్రజలు చర్చించుకుంటారు. ఇదే పెద్ద శిక్ష అనుకోవచ్చు. కానీ ఫోన్ ట్యాపింగ్ చేసి అందరి మాటలు విని సర్వం పోగొట్టుకుంది మాత్రం కేసీఆర్. బాధితులకు జరిగిన నష్టం ఏమీ లేదు. ఒకరు ఏకంగా సీఎం అయ్యారు. మరెంతో మంది కొన్ని రోజులు బాధపడి సైలెంట్ అయి ఉంటారు. పూర్తిగా నష్టపోయి దిగులు చెందుతోంది మాత్రం అన్నీ చేయించిన వారే. ఆయనే కేసీఆర్.

అన్నీ తెలుసుకోవడం ప్రమాదకరం !

ఫోన్ ట్యాపింగ్ ఎవరి మీద చేశారు? రాజకీయ శత్రువుల మీద కాదు. హితులు, సన్నిహితులు మీద కూడా చేశారు. ఆ వివరాలతో కేసీఆర్ అందర్నీ దూరం చేసుకున్నారు. రెండోసారి గెలిచిన తర్వాత హరీష్ రావును ఎందుకు దూరం పెట్టారు? ఈటల రాజేందర్‌ను ఎందుకు దూరం పెట్టారు? చివరికి వారిపై ఏ మాత్రం నమ్మకం లేని పరిస్థితులకు ఎందుకు వచ్చారు? తప్పని సరిగా హరీష్ రావును అంటి పెట్టుకున్నారు కానీ ఆయనపై కేసీఆర్‌కు ఇసుమంతైనా నమ్మకం లేకుండా ఎందుకు పోయింది? చివరికి తన వెన్నంటి ఉండే జోగినిపల్లి సంతోష్ కుమార్‌ని కూడా దూరం పెట్టాల్సి వచ్చింది. ఆయన భార్య పైనా ట్యాపింగ్ ప్రయోగం చేశారు. ఇవన్నీ కేసీఆర్ కుటుంబంలో చిచ్చు పెట్టాయి. ఒకరిపై ఒకరికి నమ్మకం లేకుండా పోయింది. మనశ్శాంతి కరువపోయింది. ప్రతి ఒక్కరి జీవితంలోకి తొంగి చూడటం వల్లనే ఇదంతా జరిగిందని అంటే ఎవరైనా కాదనగలరా?

తెలియకూడదని విషయాలు కూడా తెలుస్తాయి.. తట్టుకునే శక్తి ఉంటుందా ?

నేటి సమాజంలో భార్య భర్తల ఫోన్లు కూడా ఒకరికొకరు చూసేందుకు అంగీకరించరు. థంబ్ ప్రొటెక్షన్ పెట్టేసుకుంటారు. నిజానికి అలా పెట్టుకున్న వారంతా తప్పు చేస్తున్నట్లు కాదు. కానీ ఫోన్‌లో ఉన్న వాటిని చూస్తే అపార్థాలు, అపోహాలకు గురవుతారు. తర్వాత ఎన్ని చెప్పినా తాము అనుకున్నదే నిజం అనుకుంటారన్న భయం. అందుకే సీక్రెట్ ఈజ్ సీక్రెట్. అలా ఉంచుకోవడం వల్లే కాస్తంత బంధాలు నిలబడున్నాయని అనుకోవచ్చు. ఇది భార్యభర్తల మధ్యనే కాదు ఓ కుటుబం సమూహం, పార్టీ సభ్యులు లేదా స్నేహితులు దేనికైనా అన్వయించుకోవచ్చు. అలాంటిది ఫోన్ ట్యాపింగ్ చేసి మొత్తం రహస్యాలు తెలుసుకున్న వారు ఎవరైనా ప్రశాంతంగా ఉండగలరా? వాటి ద్వారా తీసుకునే చర్యలతో తనను తాను నష్టం చేసుకోరా. ఇప్పుడు అదే జరిగింది. ట్యాపింగ్ ద్వారా తెలుసుకున్నది నిజమా కాదా అన్న సంగతి తర్వాత కానీ దాని వల్ల తెలుసుకున్న వారు తమ చర్యలను నియంత్రించుకోలేరు. ఫలితంగా నష్టపోతారు. జరిగింది అదే.

దిద్దుకోలేని తప్పు !

రాజకీయ ప్రత్యర్థులపై నిఘా పెట్టారు. వారితో సొంత వారు టచ్‌లో ఉన్నారని తెలుసుకున్నారు. సొంత వారిపై నిఘా పెట్టారు. ఇంకా ఎన్నో తెలుసుకున్నారు. ఇప్పుడు ఎవర్నీ నమ్మలేని పరిస్థితి. అధికారం పోయింది. నమ్మిన లీడర్లు పోయారు. ఉన్న వారిని నమ్మలేరు. ఇక ఏం మిగిలి ఉంటుంది? మానసిక అంశాంతి తప్ప.

13వ రోజు అవంతి గెలుపు కోసం జగన్ ఎన్నికల ప్రచారం

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమిలి నియోజకవర్గం వైసిపి పార్టీ అభ్యర్థి ముత్తంశెట్టి శ్రీనివాసరావు గెలుపు కోసం విశాఖ జిల్లా యువజన విభాగం ప్రదాన కార్యదర్శి ఇల్లాపు వెంకట్ జగన్ 89వ వార్డు గోపాలపట్నం ఎన్నికలు ప్రచారంలో భాగంగా 13వ రోజు కూడా ఇంటింటా తిరిగి మహిళలకు ప్రత్యేకంగా రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఈ 5ఏళ్ళలో కులం మతం ప్రాంతం పార్టీ చూడకుండా ఎలాంటి వివక్ష చూపకుండా పైసా లంచం లేకుండా సచివాలయ వాలంటీర్ వ్యవస్థ ద్వారా నేరుగా ప్రజలకు అందించిన సంక్షేమ పథకాలు అమలు పాలన కోసం వివరించి ఆయన మళ్ళీ వస్తేనే ఈ మరిన్ని మంచి సేవలు సంక్షేమ పథకాలు అమలు అవుతాయని ఆయన వలనే పేదలకు బుడుగు బలహీనుల వర్గాల వారి మరింత న్యాయం జరుగుతుందని ఆయన ముఖ్యమంత్రి అవ్వాలి అంటే భీమిలిలో ఫ్యాన్ గుర్తు పై ఓటేసి మూడోసారి ముచ్చటగా యంయల్‌ఏగా అవంతిని గెలిపించాలని ఓటును అభ్యర్థించారు.

మోటర్ యాక్ట్ చట్టాన్ని రద్దు చేయండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో డ్రైవర్ జీవనోపాధికి నష్టం కలిగించే మోటార్ యాక్ట్ చట్టం మరియు జీవోలను రద్దు చేయాలని ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర సమితి డిమాండ్ చేసింది. విశాఖ జిల్లా ఆటో డ్రైవర్ల విస్తృత సమావేశం శనివారం ఎంవిపి కాలనీ కేఎస్ఆర్ ఫంక్షన్ హాల్‌లో గోవింద అధ్యక్షతన ఆటో డ్రైవర్ విస్తృత సమావేశం జరిగినది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆటో డ్రైవర్ల సమస్యలపై నిరంతరం పోరాడుతున్నది ఏఐటియుసి ఎర్రజెండా అని అన్నారు. డ్రైవర్లు సంఘాన్ని కంటికి రెప్పలా కాపాడుకోవాలని డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి యూనియన్ ఇచ్చిన పిలుపుకు సహకరించాలని డ్రైవర్లను కోరారు సమావేశానికి ముఖ్య అతిథులుగా ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి పడాల రమణ ఏపీ ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జి వామనమూర్తి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్ల పీకలకు ఉరితాలేసే విధంగా కేంద్ర ప్రభుత్వం చేసిన నూతన మోటార్ చట్టాన్ని సవరించాలి రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన జీవో లు కేంద్ర ప్రభుత్వం తెచ్చిన కొత్త చట్టాలు రద్దు చేయాలని డిమాండ్ చేశారు కేంద్ర ప్రభుత్వం ప్రమాదాల నివారణ పేరుతో విడుదల చేసిన 8 94 గజిట్ నోటిఫికేషన్ 106(1)(2) చట్టాన్ని సవరించాలని రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవో నెంబర్ 21 31 రద్దు చేయాలని ఆటో అండ్ మోటార్ వాహనాల మీద పెండింగ్లో ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దు చేసి డ్రైవర్లకు జీవన ఉపాధి కల్పించాలని ఆటో మోటార్ కార్మికులందరికీ పిఎఫ్ ఈఎస్ఐ పెన్షన్ తో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని భారీగా పెంచిన డీజిల్ పెట్రోల్ వంట గ్యాస్ నిత్యవసర వస్తువులు ధరలను తగ్గించి డ్రైవర్లకు ఆహార భద్రత కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేని పక్షంలో దశల వారి ఆందోళన చేపడతామని పాలకులను హెచ్చరించారు నేడు రాష్ట్రవ్యాప్తంగా దేశవ్యాప్తంగా జరుగును సార్వత్రిక ఎన్నికలలో ఆటో అండ్ మోటార్ కార్మికుల సంక్షేమానికి పాటుపడే వారి సమస్యల పరిష్కరించే ప్రజాప్రతిని ఎన్నుకోవాలని డ్రైవర్లకు పిలుపునిచ్చారు. డ్రైవర్ల సంక్షేమాన్ని విస్మరించి బడా ప్రైవేటు కార్పొరేట్ సంస్థలకు లక్షల కోట్ల రూపాయలు రాయితీలు కల్పిస్తూ రాజకీయ నాయకులకు పెన్షన్ ఇతర సౌకర్యాలు కల్పిస్తున్న పాలకులకు 24 గంటలు 365 రోజులు ప్రజలకు సేవలు అందిస్తున్న ఆటో అండ్ మోటార్ కార్మికులను గుర్తించకపోవడం దురదృష్టకరం అన్నారు. ఇప్పటికైనా డ్రైవర్లను గుర్తించి వారి సంక్షేమానికి ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని లేని పక్షంలో ఆటో మోటార్ కార్మికుల ఆగ్రహానికి ప్రభుత్వాలు తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశంలో కేలం శివరామకృష్ణ, అడ్డూరి శంకర్, చంటి, యు శివాజీ, వై వెంకట్, జీ శ్రీను, ఎన్ మధురెడ్డి, కొల్లి సన్యాసిరావు, అప్పారావు, శివ, అధిక సంఖ్యలో ఆటో డ్రైవర్‌లు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువకుల ఆశలపై నీళ్లు చల్లిన జగన్ ప్రభుత్వం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ప్రతి సంవత్సరం జనవరి నెలలో నిరుద్యోగ యువకులకు జాబ్ క్యాలెండర్ ప్రకటించి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని మాయమాటలు, నంగనాచి మాటలు చెప్పి వైసీపీ ప్రభుత్వం ముఖ్యమంత్రి జగన్ రెడ్డి 57 నెలల తర్వాత తూ తూ మంత్రంగా డీఎస్సీ ప్రకటించి నిరుద్యోగ యువకులు ఆశలపై నీళ్లు చల్లారని తెలుగుదేశం పార్టీ అనకాపల్లి జిల్లా అధ్యక్షులు మాజీ శాసనమండలి సభ్యులు బుద్ధ నాగ జగదీశ్వరరావు జగన్ రెడ్డి ప్రభుత్వం పై విరుచుకుపడ్డారు. ఉమ్మడి విశాఖ జిల్లాలో ఇప్పటికే టెట్ పరీక్షలలో అర్హత పొంది ఉన్నారని అదే విధంగా గత ఐదు సంవత్సరాల కాలంగా ఉద్యోగాల కోసం ఎదురుచూసి కోచింగ్ సెంటర్ లో కోచింగ్ తీసుకొని సెంట్రల్ వాళ్లకి వేలాది రూపాయలు చెల్లించారని తీరా ప్రభుత్వం నోటిఫికేషన్ విషయములో లోపాలు తెలుసుకునే నిరుద్యోగులను నమ్మించడానికి నోటిఫికేషన్ ఇచ్చారని వారు ఎంతో నమ్మకంతో ఆశలు పెట్టుకున్న దానికి నిరాశ మిగిలిందని నాగ జగదీష్ అన్నారు. డీఎస్సీ నిర్వాహణలో ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని మొదట ప్రకటించిన షెడ్యూల్ మార్చి రెండవ షెడ్యూల్ విడుదల చేసిన పరీక్షలు నిర్వహణలో చేతులెత్తేసారని దీనికి ఎన్నికల కమిషన్ అనుమతి ఇవ్వలేదని పాఠశాల విద్యాశాఖ సాకుగా చూపిస్తున్న అసలు డీఎస్సీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదనే విషయం తేటతెల్లమైందని నాగ జగదీష్అన్నారు.

రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి ముద్ద కాశి విశ్వేశ్వరరావు మాట్లాడుతూ విద్యాశాఖమంత్రి, ముఖ్యమంత్రి జగన్ మెగా డీఎస్సీ నిర్వహించి తీరుతామని చెప్పిన పెద్దలు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఒక్క టీచర్ పోస్టు కూడా భర్తీ చేయలేని అసమర్థత ప్రభుత్వం అని, గత సంవత్సరం 10416 పోస్టులకు నోటిఫికేషన్ జారీ చేసి వివిధ శాఖలకు సంబంధించిన పోస్టులను నేటికీ భర్తీ చేయలేని దద్దమ్మ ప్రభుత్వం అని, అలాగే గ్రూప్ వన్, గ్రూప్ టు, 763 పోస్టులు గందరగోళం సృష్టించి అమ్మేసుకున్నారని ఈ విషయంలోనూ కూడా నిరుద్యోగ యువతీ యువకులను మోసం చేశారని మోసానికి మారుపేరు జగన్ రెడ్డిని నాగ జగదీష్ మండిపడ్డారు. అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ మాట్లాడుతూ స్వర్గీయ ఎన్టీ రామారావు హయాంలో 1984, 86, 89 సంవత్సరాలలో చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న హయాంలో కూడా 1996, 98, 2000, 2001, 2002, 2003 ఉద్యోగాల కోసం నోటిఫికేషన్లు భర్తీ చేశారని విభజిత ఏపీలోనూ 2014, 2018 లో ఉద్యోగాలకు నోటిఫికేషన్ ఇచ్చి భర్తీ చేశారని, అదేవిధంగా రాజశేఖర్ రెడ్డి ముఖ్య మంత్రిగా ఉన్నప్పుడు 2006, 2008లో నోటిఫికేషన్లు ఇచ్చి భర్తీ చేశారని ఏ ప్రభుత్వంలోనూ సరిగ్గా మూడు నెలలకు ముందు ఎన్నికల సమయంలో నోటిఫికేషన్లు ఇవ్వలేదని, అలాగే ఎన్నికలకు ముందు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంలో మొట్టమొదటి సారిగా జగన్ రెడ్డి ప్రభుత్వం నోటిఫికేషన్ ఇచ్చి ఒక్క ఉద్యోగం కూడా భర్తీ చేయలేని తొలి ప్రభుత్వంగా జగన్ రెడ్డి ప్రభుత్వం దేశంలోనే రికార్డులకి ఎక్కిందని నాగ జగదీష్ ఎద్దేవా చేశారు. విలేకరుల సమావేశంలో రాష్ట్ర పెన్షనర్స్ అసోసియేషన్ కార్యదర్శి బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు, అనకాపల్లి జిల్లా నోబుల్ టీచర్స్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు కాండ్రేగుల సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల ఆదరణ మరువలేనిది

ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మశ్రీ

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ శనివారం చోడవరం మేజర్ పంచాయతీ పరిధిలో కోటవీది పరిదేశమ్మ గుడి వద్ద ఎన్నికల శంఖారావ ప్రచార యాత్రలో ఆయన పాల్గొన్నారు. ప్రజలకు మేలు చేయడమే లక్ష్యంగా ఎన్నికల బరిలోకి దిగుతున్నామని, ప్రజలు చూపిస్తున్న ఆదరణ మరువలేనిదని ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ వ్యాఖ్యానించారు. ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

బొగ్గు లారీలు అధిక లోడు వల్ల ప్రమాదాలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలంలో బొగ్గు లారీలతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న ప్రజలను ప్రభుత్వాలు పట్టించుకోవడం లేదు, దీంతో బొగ్గు లారీలతో భారీ ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయి. ఆర్టీవో, పోలీస్ అధికారులకు గతంలో పలుమార్లు ఫిర్యాదు చేయడం జరిగిందని తాజాగా మరోసారి లంకెలపాలెంలో బొగ్గు లారీ కారణంగా భారీ ప్రమాదం జరిగిందని, ఇప్పటికైనా బొగ్గు లారీలను ఈ రహదారులగుండా ప్రయాణించకుండా చర్యలు తీసుకోవాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శనివారం స్థానిక విలేకర్లతో మాట్లాడుతూ బొగ్గు లారీలు అధిక లోడుతో నిబంధనలకు విరుద్ధంగా భారీ ఎత్తున బొగ్గుని రోడ్డుపై వెదజల్లుతూ తీవ్ర కాలుష్యానికి కారణం అవుతున్నాయని, ప్రమాదాలు దీని వలన జరుగుతున్నాయని, ద్విచక్ర వాహనదారులు ఈ మార్గం గుండా ప్రయాణించడానికి అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని ఆయన పేర్కొన్నారు. లంకెలపాలెం, పరవాడ, దేశపాత్రునిపాలెం, కలపాక వంటి గ్రామాల్లో తీవ్ర కాలుష్యంతో బొగ్గు లారీల నుండి వెదజల్లుతున్న ధూళితో ప్రజలు తీవ్రమైన సమస్యలు ఎదుర్కొంటున్నారని, వెంటనే బొగ్గు లారీలను అధిక లోడ్లను నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. బొగ్గు లారీ కాంట్రాక్టర్లతో అధికారి యంత్రాంగం కుమ్మక్కైందని దీనివల్లనే ప్రమాదాలు చోటు చేసుకుంటున్నాయని, ప్రమాదాలు అరికట్టడానికి నిర్దిష్టమైన చర్యలు తీసుకోవాలని గనిశెట్టి ఆర్టీవో, పోలీస్ అధికారులను డిమాండ్ చేశారు.

విద్యుత్ చార్జీల వసూలుకేంద్రాలు పనిచేస్తాయి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): విద్యుత్ చార్జీల వసూలుకేంద్రాలు ఆదివారం కూడా పనిచేస్తాయని ఏపీ ఈపీడిసిఎల్, యలమంచిలి ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ కె.రాజశేఖర్ శనివారం నాడు ఒక ప్రకటనలో తెలిపారు. విద్యుత్ వినియోగదారులంతా ఈ సదవకాశాన్ని వినియోగించుకుని వారి విద్యుత్ బిల్లులను చెల్లించుకోవాలన్నారు.

పేదలకు అండగా నిలిచేది జగన్ ప్రభుత్వమే

చోడవరం, (విశాఖ సమాచారమ్): పేదలకు అండగా నిలిచేది జగన్ ప్రభుత్వమేనని స్థానిక జడ్పిటిసి దొండా రాంబాబు అన్నారు. శనివారం బుచ్చయ్యపేట మండలంలోని నీలకంఠాపురంలో ఎమ్మెల్యే అభ్యర్థి ధర్మశ్రీకి మద్దతుగా ఆ పార్టీ మండల నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటి ఇంటికి తిరిగి సంక్షేమ పథకాలు గూర్చి వివరించారు. ఫ్యాన్ గుర్తుల పై ఓటు వేసి ధర్మశ్రీ, బూడిలను గెలిపించాలని కోరారు. ఎంపీపీ, మండల ఇంచార్జ్ శేషుతో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.

అగ్నిప్రమాదంతో పశువుల పాక దగ్ధం

3 ఆవులు, 2 పెయ్యలు మృతి

చోడవరం, (విశాఖ సమాచారమ్): బుచ్చయ్య పేట మండలం చిన్నప్పన్నపాలెం గ్రామంలో శనివారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో పశువులు పాక పూర్తిగా దగ్ధమైనది, మూడు ఆవులు, రెండు పెయ్యలు సజీవ దహన మయ్యాయి. ఎండలు కారణంగా దొండా గణేష్ తన పశువుల పాకలో ఆవులను కట్టివేశారు. ఇంతలో సమీపంలో సరుగుడు తోట చెత్తకు నిప్పు అంటించగా ఆ మంటలు పశువుల పాకకు అంటుకొని అగ్ని ప్రమాదం జరిగింది. రూ. 2 లక్షలకు పైబడి ఆస్తి నష్టం సంభవించి ఉంటుందని బాధిత రైతు తెలిపారు.

ఉప్పు నీళ్లతో తలస్నానం చేయడం వల్ల జుట్టు నెరిసిపోతుందా?

మన ఆరోగ్యాన్ని కాపాడుకోవడం ఎంత ముఖ్యమో అందాన్ని కాపాడుకోవడం కూడా అంతే ముఖ్యం. ఆ విధంగా జుట్టును చాలా జాగ్రత్తగా కాపాడుకోవాలి. కానీ మనం నివసించే వాతావరణంలో కొన్ని పర్యావరణ కారకాల వల్ల మన జుట్టు ప్రభావితమయ్యే అవకాశం ఉంది. అందులో ఒకటి ఉప్పునీటితో స్నానం చేయడం.

మీరు తలస్నానం చేసేనప్పుడు ఉప్పునీరు మీ జుట్టును పాడు చేస్తోందా? ఉప్పునీటిలో స్నానం చేయడం వల్ల మీ జుట్టు చిన్న వయస్సు నుండే నెరిసిపోవడం ప్రారంభం అవుతోందా? ఇలాంటి సందేహాలకు సమాధానం చెప్పాల్సిన కొన్ని ముఖ్యమైన అంశాలు ఇక్కడ ఉన్నాయి.

వెంట్రుకల కుదుళ్లలో కనిపించే మెలనోసైట్లు మన జుట్టుకు రంగును ఇస్తాయి. వయసు పెరిగే కొద్దీ ఈ మెలనోసైట్ల సంఖ్య తగ్గడం ప్రారంభమవుతుంది. అందుకే వయసు పెరిగే కొద్దీ మన జుట్టు నెరిసిపోతుంది. సరే,

ఉప్పు నీరు మీకు గ్రే హెయిర్ కు సమస్యను కలిగిస్తుంది?

సాల్ట్ వాటర్ వల్ల గ్రే హెయిర్ సమస్య వస్తుంది. ఉప్పు నీరు జుట్టు పొట్టను దెబ్బతీస్తుంది మరియు జుట్టు పొడిగా మరియు విరిగిపోయేలా చేస్తుంది. దీని కారణంగా వారు అకాల బూడిద జుట్టు సమస్యను ఎదుర్కొంటారు. అదేవిధంగా, మీ జుట్టును ఎక్కువసేపు సూర్యరశ్మికి గురిచేయడం వల్ల కూడా మీ జుట్టు దెబ్బతింటుంది. దీనివల్ల అకాల గ్రే హెయిర్ సమస్య కూడా వస్తుంది.

తెల్ల జుట్టుకు ప్రమాద కారకాలు:

ఉప్పునీరు మీ జుట్టును త్వరగా తెల్లగా మార్చుతుంది.

మీ తల్లిదండ్రులకు లేదా తాతలకు గ్రే హెయిర్ సమస్య ఉన్నట్లయితే, మీకు కూడా ముందుగా నెరిసిన జుట్టు సమస్య వచ్చే అవకాశాలు ఉన్నాయి.

థైరాయిడ్ రుగ్మతలు నెరిసిన జుట్టు సమస్యను కలిగిస్తాయి.

విటమిన్ లోపం వల్ల నెరిసిన జుట్టు సమస్య వస్తుంది.

ఆరోగ్యకరమైన జుట్టును నిర్వహించడానికి చిట్కాలు:

జుట్టును ఎప్పటికప్పుడు శుభ్రం చేసుకోవాలి. జుట్టు తేమగా ఉండేందుకు కండీషనర్ ఉపయోగించండి. అధిక హెయిర్ స్టైలింగ్ సాధనాలను నివారించండి. UV కిరణాల నుండి జుట్టును రక్షించండి. విటమిన్లు మరియు ఖనిజాలు సమృద్ధిగా ఉండే పోషకాహారం తినండి. మీకు గ్రే హెయిర్ సమస్య ఉంటే వెంటనే డెర్మటాలజిస్ట్ ను సంప్రదించండి.

ఉప్పు నీటితో స్నానం చేయడం వల్ల మీ జుట్టుకు సమస్యలు వస్తాయి:

ఉప్పు నీరు మీ జుట్టును డీహైడ్రేట్ చేస్తుంది. దీంతో జుట్టు పొడిబారడంతోపాటు పెళుసుగా మారుతుంది. ఉప్పునీరు జుట్టులోని తేమను తొలగించడం వల్ల ఈ సమస్య వస్తుంది. ఉప్పు నీరు మీ జుట్టు యొక్క బయటి పొరను దెబ్బతీస్తుంది. దీని వల్ల జుట్టు చిట్లడం, జుట్టు చిట్లడం, జుట్టు దిక్కుకోవడం వంటివి జరుగుతాయి. ఉప్పు నీళ్లతో తలస్నానం చేయడం వల్ల వెంట్రుకల రంగు పడిపోవడం ప్రారంభమవుతుంది. ఎందుకంటే ఉప్పు నీరు మీ జుట్టు రంగును మార్చి, డల్ చేస్తుంది. ఉప్పునీరు తలకు చికాకు కలిగిస్తుంది. మీరు సున్నితమైన చర్మం కలిగి ఉంటే, మీరు దురద మరియు ఎరుపు వంటి సమస్యలను ఎదుర్కొంటారు.

ఉప్పు నీటిలో మీ జుట్టును ఎలా రక్షించుకోవాలి?

ఉప్పు నీళ్లతో తలస్నానం చేసే ముందు సాధారణ మంచి నీళ్లతో మీ జుట్టును కడుక్కోండి. ఇది మీ జుట్టు చాలా ఉప్పు నీటిని గ్రహించకుండా నిరోధించవచ్చు. ఉప్పునీటిలో స్నానం చేసేటప్పుడు పొంచో లేదా జడతో స్నానం చేయవచ్చు. ఇది మీ జుట్టుకు హానిని తగ్గిస్తుంది. ఉప్పు నీటిలో తలస్నానం చేసిన తర్వాత సాధారణ నీటితో మీ జుట్టును కడగాలి. ఇది జుట్టు నుండి ఉప్పు మరియు క్లోరిన్ తొలగించవచ్చు. సాల్ట్ వాటర్ బాత్ తర్వాత జుట్టుకు హెయిర్ మాస్క్ లేదా కండీషనర్ అప్లై చేయండి. ఇది జుట్టుకు తగిన తేమను అందించడంలో సహాయపడుతుంది.

ఉదయాన్నే దాల్చిన చెక్క నీరు తాగితే ?

దాల్చిన చెక్క అద్భుతమైన రుచి, సువాసనకు ప్రసిద్ధి. అందుకే అనేక రకాల వంటకాల రుచిని మెరుగుపరచడానికి దీనిని ఉపయోగిస్తారు. దాల్చిన చెక్కలో కార్బోహైడ్రేట్లు, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం, ఫాస్పరస్ సహా యాంటీ ఆక్సిడెంట్లు ఇందులో పుష్కలంగా లభిస్తాయి. అందుకే దాల్చినచెక్కను తీసుకోవడం ఆరోగ్యానికి మంచిదని ఆరోగ్య నిపుణులు పేర్కొంటున్నారు. దాల్చిన చెక్కలోని ఔషధ గుణాలు, పోషకాలు పలు సమస్యల నివారణకు సహాయపడతాయి. అంతేకాకుండా దాల్చిన చెక్క నీరు కూడా ఆరోగ్యానికి చాలా మంచిని చెబుతున్నారు. రోజూ ఒక గ్లాసు దాల్చినచెక్క నీరు పరగడుపున తాగితే ఎన్నో సమస్యలు దూరమవుతాయి. గ్లాసు దాల్చిన చెక్క నీరు తాగడం వల్ల మన ఆరోగ్యానికి ఎలాంటి ప్రయోజనాలు కలుగుతాయో తెలుసుకోండి.

జీర్ణక్రియ మెరుగుపడుతుంది: దాల్చిన చెక్కలో సహజమైన జీర్ణక్రియ లక్షణాలు ఉన్నాయి. ఇది జీర్ణవ్యవస్థను మెరుగ్గా నిర్వహించడానికి సహాయపడుతుంది. దాల్చిన చెక్క నీటిని రోజూ తాగడం వల్ల గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్ధకం వంటి సమస్యలు చాలా వరకు నయమవుతాయి.

జ్ఞాపకశక్తి బలపడుతుంది: రోజూ దాల్చిన చెక్క నీటిని తాగితే మెదడు మెరుగ్గా పనిచేయడానికి సహాయపడుతుంది. ఇది మీ ఏకాగ్రతను పెంచుతుంది, ఇంకా జ్ఞాపకశక్తిని బలోపేతం చేయడంలో సహాయపడుతుంది. అంతేకాకుండా, అల్జీమర్స్ వ్యాధి ప్రమాదాన్ని కూడా తగ్గించవచ్చు.

గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది: దాల్చిన చెక్క నీటిని క్రమం తప్పకుండా తాగే వారి సిరల్లో చెడు కొలెస్ట్రాల్ స్థాయి తక్కువగా ఉంటుంది. ఇది రక్తపోటును నిర్వహించడంలో సహాయపడుతుంది. దీంతో గుండె ఆరోగ్యం మెరుగుపడుతుంది. గుండెపోటు వంటి తీవ్రమైన వ్యాధులను తగ్గించడంలో సహాయ పడుతుంది.

రోగనిరోధక శక్తి పెరుగుతుంది: యాంటీ మైక్రోబియల్, యాంటీ వైరల్ లక్షణాలు దాల్చిన చెక్కలో పుష్కలంగా ఉన్నాయి. ఇది మన శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచుతుంది. ఇంకా జలుబు, దగ్గు, ఫ్లూ, జ్వరం వంటి వైరల్ వ్యాధుల ప్రమాదాన్ని చాలా వరకు తగ్గిస్తుంది.

చర్మానికి మేలు చేస్తుంది: దాల్చిన చెక్క నీరు మంటను తగ్గిస్తుంది. తద్వారా ఆరోగ్యకరమైన ఛాయను ప్రోత్సహించడం ద్వారా చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇది మొటిమలతోపాటు అనేక చర్మ సమస్యలను దూరం చేస్తుంది.

నీటిలో దాల్చిన చెక్క వేసి మరగించిన అనంతరం గోరువెచ్చగా ఉన్న నీటిని తాగాలని చెబుతున్నారు.

ఈ ఫుడ్ ఐటెమ్స్ ఎక్కువ రోజులు వాడితే డేంజర్

ప్రతి ఒక్కరూ కిచెన్‌లో కొన్ని పదార్థాలు వాడతారు. కొన్ని సీజనల్ వస్తువులని వంటగదిలో పెడతారు. ఇవి కొన్ని ఎక్కువరోజులు నిల్వచేస్తే వాటిలోని పోషకాలు నాశనమవుతాయి. అలాంటి కొన్ని వస్తువులు ఎక్కువగా వాడొద్దు.

వంట సోడా ప్రతి ఇంట్లో వంటసోడా ఎక్కువగా వాడతారు. 1 లీటర్, 10 లీటర్ డబ్బాల్లో పెట్టి వాడతారు. ఆఫర్‌లో ఉన్నప్పుడు ఎక్కువగా కొంటారు. తర్వాత వాడతారు. కానీ, ఇది ఎక్కువ రోజులు ఉంచితే ఓ రకమైన వాసన వస్తుంది. దీని వల్ల రుచి మారుతుంది. ఇది అస్సలు మంచిది కాదు.

మిల్క్ ప్రొడక్ట్స్ చాలా మంది మిల్క్ ప్రొడక్ట్స్ వాడతారు. ఇందులో చీజ్, నెయ్యి, వెన్న మొదలైన వాటిని వాడతారు. వీటిని ఎక్కువ టైమ్ నిల్వ చేయకపోవడమే మంచిది. ఇలాంటివి ఎక్కువగా కొని స్టోర్ చేస్తే అందులో బ్యాక్టీరియా చేరుతుంది. దానిని వాడడం మంచిది కాదు.

పండ్లు, కూరగాయలు వారం కన్నా ఎక్కువ రోజులు కూరగాయలు పండ్లు స్టోర్ చేస్తారు. కూరగాయలు, పండ్లు తాజాగా కొంటారు. వాటిని ఎక్కువగా స్టోర్ చేస్తే పోషకాలు తగ్గుతాయి. అందుకే ఎక్కువ వాడొద్దు. వీటిని ఎప్పటికప్పుడు ఫ్రెష్‌గా వాడితే చాలా మంచిది.

మసాలాలు కొన్ని పదార్థాలు ఆహారానికి రుచిని పెంచుతాయి. అందులో దాల్చిన చెక్క, లవంగాలు, పసుపు, యాలకులు ఉంటాయి. వీటిని ఎక్కువ రోజులు స్టోర్ చేస్తే అందులోని పోషకాలు క్షీణిస్తాయి. నిజానికి వాటి వాసన తగ్గిపోవడంలో వాటి ప్రొడక్ట్ తగ్గిపోతుంది. కానీ, సుగంధ ద్రవ్యాలని నెలకన్నా ఎక్కువ రోజులు స్టోర్ చేయొద్దు.

ఒక్క క్యారెట్ వంద లాభాలు

క్యారెట్‌లో ఎన్నో పోషకాలు దాగున్నాయి. అంతేకాకుండా క్యారెటిన్ కాన్సెంట్రేట్ పుడ్ అంటారు. ఎందుకంటే ఇది చర్మం, జుట్టుకు అవసరమైన పోషకాలతో నిండి ఉంటుంది. విటమిన్లు ఎ, ఇ, యాంటీఆక్సిడెంట్లు, ఇతర ముఖ్యమైన పోషకాలు, మీ ఆహారంలో ఖనిజాలతో పాటు మీ చర్మాన్ని మెరిసేలా చేస్తుంది. మెరిసే చర్మాన్ని పొందడానికి మీరు క్యారెట్‌ను ఫేస్ ప్యాక్‌ల రూపంలో కూడా ఉపయోగించవచ్చు. అందుకే క్యారెట్ వల్ల ఆరోగ్యానికే కాదు అందానికి కూడా ఎన్ని ప్రయోజనాలు చేకూరుతాయని నిపుణులు పేర్కొంటున్నారు. క్యారెట్‌లో విటమిన్లు, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. ఈ పోషకాలు కాకుండా, క్యారెట్ విటమిన్ సి, లుటిన్, జియాక్సంథిన్, విటమిన్ కె, డైటరీ ఫైబర్ మొదలైన వాటికి మంచి మూలం. క్యారెట్‌లో పిల్లల ఎదుగుదలకు అవసరమైన బీటా కెరోటిన్ ఉంటుంది. ఇది రోగనిరోధక శక్తిని పెంచుతుంది. బీటా కెరోటిన్ శరీరంలో విటమిన్ ఎగా మారుతుంది. అంధత్వం నుంచి బయటపడేలా చేస్తుంది. ఇంకా కంటి సమస్యలను దూరం చేస్తుంది.

క్యారెట్‌లో సహజ చక్కెరలు తక్కువగా ఉంటాయి. ఈ డైటరీ ఫైబర్ రక్తంలోకి చక్కెర శోషణను నెమ్మదిస్తుంది. క్యారెట్‌లో విటమిన్ సి, కె, మాంగనీస్, కాల్షియం, ఐరన్, పొటాషియం, కాపర్, ఫాస్పరస్ వంటి ఖనిజాలు ఉంటాయి. మానవులకు లభించే యాంటీఆక్సిడెంట్ల ప్రాథమిక వనరులలో క్యారెట్ ఒకటి. వాటిలో తగినంత మొత్తంలో విటమిన్ ఎ శరీరం నుండి ఫ్రీ రాడికల్స్‌ను తొలగించడానికి సహాయపడుతుంది. ఇవి కాలేయంలో కొవ్వు, పిత్తం పేరుకు పోకుండా నిరోధిస్తాయి.

క్యారెట్ మొటిమలు, చర్మకోశ, మొటిమలు, దద్దుర్లు మొదలైన చర్మ వ్యాధులకు చికిత్స చేస్తుంది. పీటలో యాంటీ ఆక్సిడెంట్ గుణాలు ఉంటాయి, బీటా కెరోటిన్ పుష్కలంగా ఉంటాయి. ఇది చర్మంపై మచ్చలను నయం చేయడంలో పనిచేస్తుంది.

చాలా విషయాలు పాడి చర్మాన్ని కలిగిస్తాయి. ముఖ్యంగా వేసవిలో చర్మం పాడిబారినప్పుడు.. క్యారెట్‌లను మీ ఆహారంలో చేర్చుకోవడం ద్వారా దీనిని తగ్గించుకోవచ్చు. ఇది మీ చర్మాన్ని తేమగా, మృదువుగా ఉంచడంలో సహాయపడుతుంది.

క్యారెట్‌లోని బీటా కెరోటిన్ చర్మాన్ని ప్రకాశవంతం అయ్యేలా చేస్తుంది. ఇందులో ఉండే విటమిన్ ఎ, యాంటీఆక్సిడెంట్లు సూర్య కిరణాల వల్ల చర్మం దెబ్బతినే ప్రమాదాన్ని తగ్గిస్తాయి. ఇలా చర్మ ఆరోగ్యాన్ని మరింత మెరుగుపరుస్తుంది.

క్యారెట్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఇందులోని పీచు పదార్థం మలబద్ధకం నుంచి ఉపశమనం కలిగిస్తుంది. క్యారెట్ తినడం వల్ల పేగు పరాన్నజీవుల వల్ల వచ్చే పొట్ట సమస్యలు తగ్గుతాయి. క్యారెట్ కాలేయం నుంచి చెడు కొలెస్ట్రాల్‌ను తొలగించడానికి శరీరం నుండి విషపూరిత అంశాలను తొలగించడానికి సహాయపడుతుంది.

భోజనం తర్వాత పచ్చి క్యారెట్ తినడం వల్ల దంతాలు శుభ్రపడతాయి. అలాగే నోటి దుర్వాసనను దూరం చేస్తాయి. రోగనిరోధక శక్తిని మెరుగుపరచడంలో సహాయపడుతుంది. ఇంకా గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది.

క్యారెట్లు ఎముకల ఆరోగ్యానికి కూడా తోడ్పాటును అందిస్తాయి. క్యారెట్ రక్షపోటును నియంత్రించడంలో సహాయపడటంతోపాటు గుండె జబ్బులు వచ్చే ప్రమాదాన్ని తగ్గిస్తుంది.

తినేటప్పుడు ఈ నియమాలు పాటించండి

మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట ఒకసారి రక్తంలో చక్కెరను పరీక్షించుకోవాలి, తద్వారా వారు ఏ ఆహారాలు తింటే మంచిదో.. శరీరానికి ఇన్సులిన్ అవసరమా లేదా అనేది తెలుసుకుంటారు. ఉదయం 7 , 8 గంటల మధ్య ఫైబర్, ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లతో కూడిన అల్పాహారం తీసుకోండి. మీరు బెర్రీలు, గుడ్డు, క్రీమ్ లేని పాలు, మొలకెత్తిన ధాన్యాలు వంటి వాటిని చేర్చవచ్చు.

మధుమేహం వ్యాధి వేగంగా వ్యాపిస్తోంది. చిన్న పెద్ద అనే తేడా లేకుండా అందరికీ వెంటాడుతోంది. ప్రపంచ వ్యాప్తంగా డయాబెటిస్ కేసులు వేగంగా పెరిగిపోతున్నాయని ప్రపంచ ఆరోగ్య సంస్థ (డబ్ల్యూహెచ్‌వో) చెబుతోంది. సరికాని ఆహారపు అలవాట్లు, సరికాని దినచర్య మధుమేహానికి ప్రధాన కారణాలు. ప్యాంక్రియాస్‌లో ఇన్సులిన్ లోపం, రక్తంలో గ్లూకోజ్ స్థాయి పెరగడం వల్ల వచ్చే ఈ ఆరోగ్య సమస్యలో ఆహార పట్ల శ్రద్ధ వహించడం చాలా ముఖ్యమైన విషయం. మధుమేహంతో బాధపడుతున్న వ్యక్తులు తరచుగా అధిక మరియు తక్కువ రక్తంలో చక్కెర స్థాయిల సమస్యను ఎదుర్కొంటారు. మీరు మీ దినచర్యలో ఆహార నియమాలు లేదా మంచి అలవాట్లను పాటించినట్లయితే బ్లడ్ షుగర్ చాలా వరకు నియంత్రించబడుతుంది.

అధిక రక్త చక్కెర స్థాయిల కారణంగా, డయాబెటిక్ రోగి కంటి చూపు సరిగా లేకపోవడం నుండి తీవ్రమైన మూత్రపిండాలు, గుండె సంబంధిత వ్యాధుల వరకు సమస్యలను ఎదుర్కొంటారు. డయాబెటిస్‌లో స్ట్రోక్ ప్రమాదం కూడా బాగా పెరుగుతుంది. అందువల్ల ఆహారంలో ఆరోగ్యకరమైన ఆహారాన్ని చేర్చడం, రోజువారీ ఆహారం, మధ్యాహ్నాన్ని అనుసరించడం చాలా ముఖ్యం.

అల్పాహారానికి ముందు ఇలా చేయండి:

మధుమేహ వ్యాధిగ్రస్తులు ఉదయం పూట ఒకసారి రక్తంలో చక్కెరను పరీక్షించుకోవాలి. తద్వారా వారు ఏ ఆహారాలు తింటే మంచిదో, శరీరానికి ఇన్సులిన్ అవసరమా లేదా అనేది తెలుసుకుంటారు. ఉదయం 7-8 గంటల మధ్య ఫైబర్, ప్రోటీన్, కాంప్లెక్స్ కార్బోహైడ్రేట్లతో కూడిన అల్పాహారం తీసుకోండి. మీరు బెర్రీలు, గుడ్డు, క్రీమ్ లేని పాలు, మొలకెత్తిన ధాన్యాలు వంటి వాటిని చేర్చవచ్చు.

ఆహారం మధ్య అంతరం ఉండకూడదు: డయాబెటిక్ పేషెంట్లు భోజనాల మధ్య ఎక్కువసేపు ఉండకూడదు. మధ్యలో ఆరోగ్యకరమైన స్నాక్స్ తీసుకోవాలి. ఉదయం 10 గంటలకు పండ్లు, డ్రై ఫ్రూట్స్, లెమన్ వాటర్ వంటి వాటిని తీసుకోవాలి. అలాగే సాయంత్రం 4-5 గంటల మధ్య, మీరు ధాన్యపు టోస్ట్, వెజిటబుల్ సూప్, యావిల్ లేదా షుగర్ లేని టీ, షుగర్-ఫ్రీ కుకీలను తినవచ్చు.

మధ్యాహ్న భోజనం సంగతేంటి? మధుమేహ వ్యాధిగ్రస్తులు 1-1:30 మధ్య భోజనం చేయడం మంచిది. ఇందులో గోధుమలకు బదులు మిక్స్‌డ్ ఫ్లోర్ రోటీని తీసుకోవాలి. ఇది రక్తంలో చక్కెర స్థాయిలు పెరిగే ప్రమాదాన్ని తగ్గిస్తుంది. మధ్యాహ్న భోజనంలో వెజిటబుల్ సలాడ్, పెరుగు, పప్పు, పచ్చి కూరగాయలు చేర్చండి.

డిన్నర్‌ని సరిగ్గా ట్రైక్ చేయండి: డయాబెటిస్‌లో చాలా మంది వ్యక్తులు రాత్రిపూట రక్తంలో చక్కెర పెరుగుదల గురించి ఫిర్యాదు చేస్తారు. కాబట్టి రాత్రి 7-8 గంటల మధ్య రాత్రి భోజనం తీసుకోవాలి. తద్వారా ఆహారం జీర్ణం కావడానికి సరైన సమయం పడుతుంది. ఆహారంలో ఫైబర్, ప్రోటీన్లు అధికంగా ఉండేలా చూసుకోండి. శుద్ధి చేసిన కార్బోహైడ్రేట్లతో కూడిన ఆహారాన్ని నివారించండి. తేలికపాటి ఆహారాన్ని తినండి. డిన్నర్ తర్వాత తప్పకుండా వాకింగ్ కి వెళ్లండి.

కడుపులో మంట-ఎసిడిటీ ఇబ్బంది పెడుతోందా?

పండగలు, పబ్బాల సమయంలో రోజూ తినేదానికంటే ఓ ప్లేట్ ఎక్కువగానే లాగించేస్తుంటారు. అయితే మీ సంతోషాలకు ఎసిడిటీ అడ్డు వస్తే కష్టమే. తిన్న ఆహారం సక్రమంగా జీర్ణం కాకపోవడం వల్లనే ఎసిడిటీ వస్తుంది. ఇది జీర్ణక్రియ ఆరోగ్యంపై తీవ్ర ప్రభావాన్ని చూపుతుంది. కొంతమంది వేళకు ఆహారం తీసుకోరు. మధ్యాహ్నం 12 గంటలకు బ్రేక్ ఫాస్ట్ చేసి, రాత్రి 3:30 గంటలకు భోజనం చేస్తుంటారు. మధ్యలో ఆకలిగా అనిపిస్తే బయటి ఆహారాలను ఎక్కువగా తింటారు. దీంతో నమస్య ప్రారంభం అవుతుంది. ఈ నమస్యలు ప్రధానంగా గ్యాస్-గుండె మంటలకు కారణమవుతాయి. గ్యాస్-గుండె మంట నుంచి ఉపశమనం కలిగించే సహజ పద్ధతులను ఆరోగ్య నిపుణులు సూచిస్తున్నారు. అవేంటో తెలుసుకుందాం.

కలబంద రసం

గ్యాస్-గుండెల్లో మంట సంభవించినప్పుడు, తేనుపు ప్రారంభ మవు తుంది. గ్యాస్ కారణంగా కడుపు ఉబ్బరం, ఛాతీ, గొంతు మంట సమస్య తలెత్తుతుంది. కొన్నిసార్లు ఛాతీ నొప్పి కూడా వస్తుంది. ఫలితంగా ఆహారం సరిగ్గా జీర్ణం కాకపోవడం వల్ల పొట్ట సరిగ్గా శుభ్రం కాదు. ప్రీట్ ఫుడ్ వల్ల కూడా డయేరియా సమస్యలు కూడా వస్తాయి. ఈ పరిస్థితి నుంచి తక్షణ ఉపశమనం పొందడానికి కలబంద రసం ప్రభావ వంతంగా పనిచేస్తుంది. కలబందలో ఔషధ గుణాలు అధికంగా ఉంటాయి. కలబంద ముఖ్యంగా చర్మ సమస్యలను తగ్గించడంలో, మచ్చలను తొలగించడంలో ఉపయోగ పడుతుంది. కానీ కలబంద గట్ ఆరోగ్యాన్ని నిర్వహించడానికి, శరీరం నుంచి విషాన్ని తొలగించడంలో కూడా ప్రభావవంతంగా పనిచేస్తుంది. కలబందలో యాంటీ ఇన్‌ఫ్లమేటరీ గుణాలు ఉంటాయి. దీనిలో విటమిన్లు, అమినో యాసిడ్స్ ఉంటాయి. ఈ పదార్థాలు అసిడిటీని తగ్గించి, కడుపుని ప్రశాంతంగా ఉంచుతాయి. తాజా కలబంద రసాన్ని నీటిలో కలిపి తాగితే ఎసిడిటీ నుంచి తక్షణ ఉపశమనం లభిస్తుంది. కలబంద రసాన్ని రోజుకు 2-3 సార్లు త్రాగడం వల్ల గ్యాస్-గుండె మంట నుంచి ఉపశమనం పొందవచ్చు.

మసాలా దినుసులతో ఇలా

గుండెల్లో మంటగా అనిపించినప్పుడు తక్షణ ఉపశమనం కోసం కొన్ని సుగంధ ద్రవ్యాలు వినియోగించవచ్చు. ఇవి మీకు గ్యాస్-గుండె మంట నుంచి తక్షణ ఉపశమనం కలిగిస్తాయి. ఇటువంటి ప్రయోజనకరమైన సుగంధ ద్రవ్యాలలో జీలకర్ర, ఏలకులు, దాల్చిన చెక్క, అల్లం పొడి ముఖ్యమైనవి. ఈ మసాలాలు యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలను కలిగి ఉంటాయి. ముఖ్యంగా జీలకర్ర గ్యాస్ సమస్యలను దూరం చేయడంలో బాగా ఉపయోగపడుతుంది. ఏదైనా ఒక రకం మసాలా దినుసులను ఒక గ్లాసు నీళ్లలో వేసి బాగా మరిగించాలి. తర్వాత నీళ్లను చల్లబరిచి ఏ సమయంలోనైనా తాగితే ఎసిడిటీని పారదోలవచ్చు.

"జనసేన పార్టీలో భారీ చేరికలు"

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం ఉదయం విశాఖపట్నం శివాజీపాలెంలో గల జనసేన పార్టీ నగర కార్యాలయంలో విశాఖ దక్షిణ నియోజక వర్గం 35వ వార్డుకు చెందిన మాజీ కార్పొరేటర్ పిల్లి వరలక్ష్మి, రమణ దంపతులు జనసేన పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. పిల్లి రమణ ఆధ్వర్యంలో 35వ వార్డులో గల వెలంపేట, లక్ష్మి నగర్, పండా వీధి, కల్లుపాకలు ఏరియాలలో వివిధ సంఘాల నాయకులు వైఎస్సార్సీపీ మేదర కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ రొట్టా మోహన్, మాజి zptc ఆకుల వరలమ్మ, శెట్టిబలిజ కల్లుపాకాల సంఘం అధ్యాక్షులు యర్రా అప్పారావు, యువజన నాయకులు సుంకర నగేష్, అద్దిపిల్లి సత్తిబాబు, ఈళ్ల సత్యప్రసాద్, బొందలపు శ్రీనివాస్, ఉగ్గిన శ్రీను, చిట్టిబోయిన రాము, దొడ్డి నాగరాజు, 35వ వార్డు ఏరియాలో సుమర్ 500 మంది జనసేన పార్టీలో చేరారు. వారికి వంశీ కృష్ణ పార్టీ కండువా కప్పి జనసేన పార్టీలోకి ఆహ్వానించారు. ఈ కార్యక్రమములో 35వ వార్డు జనసేన పార్టీ అధ్యక్షులు లెంక త్రినాధ్, కడవల రఘు, దక్షిణ సమన్వయకర్త శివప్రసాద్ రెడ్డి, బొగ్గు శ్యామ్, మాన్యాల శ్రీను, బుద్దాల అనురాధ పాల్గొన్నారు.

కాన్వెంట్ హెూల్ సేల్ మార్కెట్ కు స్థలం కేటాయింపు చేస్తాం : వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కాన్వెంట్ జంక్షన్ హెూల్ సేల్ విజిటేబుల్ మార్కెట్ కు ప్రత్యామ్నాయంగా పది ఎకరాల స్థలం కేటాయించి వారి సమస్యల పరిష్కరిస్తామని విశాఖ ఎంపీ అభ్యర్థి బొత్స ఝాన్సీ, దక్షిణ ఎమ్మెల్యే అభ్యర్థి వాసుపల్లి గణేష్ కుమార్ హామీ ఇచ్చారు. శనివారం ఎన్నికల ప్రచారంలో భాగంగా విజిటేబుల్ హెూల్సేల్ మార్కెట్లో పర్యటించారు. ముందుగా వారికి స్థానిక కార్పొరేటర్ కోడిగుడ్ల పూర్ణిమ, జేసీఎస్ మండల అధ్యక్షుడు శ్రీధర్ లు బొత్స ఝాన్సీ, వాసుపల్లి గణేష్ కుమారులకు సాలువ కప్పి పూలమాలలు వేసి ఘనంగా సత్కరించి ఘన స్వాగతం పలికారు. ముందుగా అక్కడి విఘ్నేశ్వరుని దర్శించుకుని వ్యాపారులను, కళాసీలను ఆప్యాయంగా పలకరిస్తూ ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి మళ్లీ జగనన్న ముఖ్యమంత్రిని చేసుకోని వైసిపి ప్రభుత్వాన్ని అధికారంలో తీసుకురావలని అభ్యర్థించారు. అనంతరం ఎంపీ అభ్యర్థి బొత్సా ఝాన్సీ మీడియాతో మాట్లాడుతూ కార్మిక, కర్షకులకు, మహిళలకు ఆటో డ్రైవర్లకు కార్మికులకు, రూపాయి అవినీతి లేకుండా సంక్షేమ ఫలాలు అందించిన ఘనత జగనన్నకే దక్కుతుంది అన్నారు. మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి ఇక్కడ దక్షిణ నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న గణేష్ కుమార్ ను, ఎంపీ అభ్యర్థిగా తననీ అఖండ మెజార్టీతో బలపరిచి ఆశీర్వచనాలు అందజేయాలని కోరారు. తప్పకుండా అధికారంలోకి వస్తే ఇక్కడి కాన్వెంట్ జంక్షన్ హెూల్సేల్ మార్కెట్ వర్తకుల డిమాండ్ మేరకు సిటీకి దగ్గరగా పది ఎకరాల స్థలం కేటాయిస్తామని అన్నారు. ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఇక్కడ హెూల్సేల్ వర్తకులతో తనకు ఎంతో సత్సంబంధాలు ఉన్నాయని, వారి సమస్యలు డిమాండ్ల పరిష్కరించడంలో ఎంతగానో కృషి చేశానన్నారు. అలాగే వారి అభ్యర్థన మేరకు మళ్ళీ వచ్చే జగనన్న ప్రభుత్వంలో వారి కోరిక నెరవేరుస్తామని వెల్లడించారు. బొత్సా ఝాన్సీ ఎంపీ అభ్యర్థిగా 3 లక్షల అఖండ మెజార్టీతో గెలిపించుకోవాలని అభ్యర్థించారు. ఈ ప్రచార కార్యక్రమంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు కోలా గురువులు, దక్షిణ నియోజకవర్గం ఎన్నికల పరిశీలకులు ద్రోణంరాజు శ్రీ వాత్సవ్, వైసిపి సీనియర్ నాయకులు డాక్టర్ జహీర్ అహ్మద్, మాజీ కార్పొరేటర్లు ఉమామహేశ్వరరావు, గరికన గౌరి, జ్ఞానపురం హెూల్సేల్ మార్కెట్ వర్తక సంఘం ప్రతినిధులు, దక్షిణ వైసీపీ శ్రేణులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

దక్షిణంలో అశేష జన వాహినితో దూసుకుపోతున్న వంశీ కృష్ణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శనివారం 27వ వార్డు రామటాకీస్, వినాయక నగర్, శ్రీనగర్, రెడ్డి హాస్పిటల్ ఏరియాలలో తెలుగుదేశం జనసేన, భాజపా (ఉమ్మడి) అభ్యర్థి వంశీ కృష్ణ ఎన్నికల ప్రచారం చేసారు. ఆ ఏరియాల్లో ప్రజల అవసరాలు తెలుసుకున్నారు. స్వర్ణాంధ్రప్రదేశ్ రావాలంటే ఉమ్మడి ప్రభుత్వం రావాలి అన్నారు. ఆ ఏరియా ప్రజలు వంశీ కృష్ణకి బ్రహ్మరథంపట్టారు. అడుగుడుగునా హారతులు పట్టారు. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కార్యకర్తలు ఉత్సాహంతో ప్రచారం చేసారు. ఈ ప్రచారంలో 29వ వార్డు జనసేన వార్డు అధ్యక్షులు సురేష్ బాబు, టీడీపీ వార్డు అధ్యక్షులు సత్యనారాయణ, గొలగాని వీరరావు (బుజ్జి), బీజేపీ వార్డు అధ్యక్షులు కుమార్ రాజా, బీజేపీ పార్టీ ముఖ్య నాయకులు, అత్తిలి శంకరరావు, రాంకుమార్, జనసేన పార్టీ ముఖ్య నాయకులు శివప్రసాద్ రెడ్డి, జికె, మరియు టీడీపీ నాయకులు పొడుగు కుమార్, బుచ్చా రామి రెడ్డి, వానపల్లి ఫణి కుమారి, తెలుగుదేశం, జనసేన, బిజెపి, వార్డు అధ్యక్షులు, మహిళా కార్యకర్తలు, అభిమనులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఎంపి ఎంవివి చర్చి స్థలం ఏడు రోజుల్లో అప్పగించాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సిరిపురంలో గల చర్చి స్థలం కోసం పోరాటం చేస్తామని ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు డాక్టర్ కేఏ పాల్ పేర్కొన్నారు. ఆయన ఆశీల్‌మెట్ట ఫంక్షన్ హాలులో శనివారం జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడారు. గుడ్ ఫ్రైడే సీజన్ దృష్ట్యా బాప్టిస్ట్ మిషన్ ఆస్తుల పరిరక్షణకు పోరాటం చేస్తామని ప్రకటించారు. వంద ఏళ్లుగా సిరిపురంలో 18 వేల గజాలు విస్తీర్ణంలో గల స్థలం ఖరీదు రూ.550 కోట్లు విలువ వుంటుంది. విశాఖ ఎంపి ఎంవివి సత్యనారాయణ సిరిపురం చర్చి స్థలంలో అన్యాయంగా భవనాలు కడుతున్నారు అన్నారు. సిఎం జగన్ మద్దతుతోనే ఆయన ఇలా చేస్తున్నారు. ఏడు రోజుల్లో స్థలం అప్పగించకుంటే న్యాయపోరాటం తప్పదు అని హెచ్చరించారు. టీడీపీ అధినేత చంద్ర బాబు నాయుడు రూ.60 వేల కోట్ల గంగవరం పోర్టుని రూ.620 కోట్లకు అమ్మేశారు అని ఆరోపించారు. పోర్టులను ఎవరూ అమ్మలేరు, సిఎం జగన్, ఎంపి ఎంవివీ మీద న్యాయ పోరాటం చేస్తాము అని హెచ్చరించారు. హిందూ గుళ్ల, ముస్లిం ఆస్తులను దోచుకుంటున్నారు అని ఆరోపించారు. త్వరలో 33 అంశాలతో మేనిఫెస్టో విడుదల చేస్తాము అన్నారు. వరంగల్‌లో బాబూ మోహన్‌ని గెలిపించాలని కోరారు. చిట్టి వలస జ్యూట్ మిల్లు కూడా వైసీపీ నేతలు ఆక్రమిస్తున్నరు అని మండిపడ్డారు.

వరంగల్ ఎంపి అభ్యర్థి, సినీ నటుడు బాబూ మోహన్ మాట్లాడుతూ, నాయకులు ఎప్పుడు నిజాలే మాట్లాడాలి అని కోరారు. చెప్పింది చేసే పాల్ వంటి నేతల అవసరం ఎంతయినా ఉంది అన్నారు. తాను బీజేపీలో ఏడుగురు ఎంపి లను గెలిపించాను అని గుర్తు చేశారు. మంచి చేసే పార్టీలనే గెలిపించాలని కోరారు. ఉత్తరాంధ్ర ప్రజా ప్రతినిధులు పార్లమెంట్‌లో గళం విప్పడం లేదు. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ జరుగుతున్నా పట్టించుకోవడం లేదు.

గాయత్రి పీఠం అధిపతి లలితా మాత మాట్లాడుతూ, బొత్స ఝాన్సీ, ఎంవీవీ స్థానికులు కాదు అని ఎద్దేవా చేశారు. సిరిపురం వద్ద ఎంపి ఎంవివీ చేపట్టిన నిర్మాణాలకు అనుకూలంగా రోడ్డు శూల పేరిట రోడ్డు మూసి వేయడం దారుణం అన్నారు.

హిందూ ధర్మం కాలరాస్తున్నారు అని ఆరోపించారు. విశాఖలో ఫ్యాక్షనిజం చేస్తే సింహాద్రి అప్పన్న శిక్షిస్తారు అని హెచ్చరించారు.

మీడియా సమావేశంలో పార్టీ సమన్వయకర్త బాబ్జి రావు, రవి కుమార్, తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగుల పాఠశాలకు ప్రభుత్వ స్థలం ఇవ్వాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విజేఎఫ్ ప్రెస్ క్లబ్ నందు శనివారం సన్ఫ్లవర్ ఎడ్యుకేషనల్ అండ్ చారిటబుల్ సొసైటీ ఆధ్వర్యంలో మీడియా సమావేశం జరిగింది.

సన్ ఫ్లవర్ ఎడ్యుకేషనల్ సొసైటీ 1986లో స్థాపించాము అని సంస్థ కార్యదర్శి ఎం.ఎన్. కుమారి అన్నారు. నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఓపెన్ స్కూలింగ్ (ఎన్ ఐ ఓ ఎస్) పదో తరగతి నిర్వహణకు అక్రిడిటేషన్ ఇచ్చారు అని ఆమె వెల్లడించారు. డ్రాప్‌ఔట్స్ నివారణ కోసం కృషి చేస్తాము అన్నారు. తమ విద్యార్థులకు పాలిటెక్నిక్, ఇంటర్ విద్యకు అర్హత వుంటుంది అని వివరించారు. వొకేషనల్ కోర్సుల్లో శిక్షణ కింద కంప్యూటర్, కొవ్వొత్తులు, అగరబత్తి తయారీలో శిక్షణ ఇస్తున్నాము. అలాగే, ఫిజియో థెరపీ, వంటి కోర్సుల్లో కూడా శిక్షణ ఇవ్వడం జరుగుతుంది.

వీరి పునరావాసం కోసం కృషి చేస్తున్నాము. దాతల సాయంతో 37 ఏళ్లుగా విద్యా సంస్థ నిర్వహణ చేస్తున్నాము. పెద వాల్తేరులో పాఠశాల నిర్వహిస్తున్నాము.

మధురవాడ మిథిలాపురి వుడాకాలనీలో అనాథ ఆశ్రమం వుంది అని వివరించారు. ప్రస్తుతం ఇక్కడ 126 మంది విద్యార్థులు వున్నారు. విద్యార్థులకు రెండు వేల స్టైఫండ్ చెల్లిస్తున్నాము అన్నారు. తమకు ఇంత వరకు రాష్ట్ర ప్రభుత్వం స్థలం కేటాయించడం లేదని విచారం వ్యక్తం చేశారు. స్వచ్ఛంద సేవా సంస్థలకు ప్రభుత్వం భూమి కేటాయించాలి అని ప్రభుత్వ జీవో కూడా ఉందని ఆమె గుర్తు చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్థలం కేటాయించాలని ఈ సందర్భంగా వారు కోరారు.

ఘనంగా శ్రీ నూకాంబికా అమ్మవారి ఆలయ ముఖ ద్వార స్థాపన

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ప్రజల ఇలవేల్పు, కోరిన కోర్కెలు తీర్చే కల్పవల్లిగా పేరుగాంచిన అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శోభకృత్ నామ సంవత్సర ఉత్తరాయణం శిశిర ఋతువు ఫాల్గుణ మాసం బహుళపక్షం పంచమి స్థిరవారం విశేష పర్వదినాన దేవాలయం పునర్నిర్మాణంలో ఘట్టం అయిన శ్రీ అమ్మవారి ముఖద్వారం స్థాపన చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయ సహాయ కమిషనర్ బండారు ప్రసాద్, అర్చకులు, ఆలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పాయకరావుపేట, నక్కపల్లి మండలాల్లో స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసుల దాడులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కె.వి.మురళీ కృష్ణ జాయింట్ డైరెక్టర్ బి.విజయ భాస్కర్, ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ జయసింహా చౌదరిలకు వచ్చిన ఇంటెలిజెన్స్ సమాచారం మేరకు అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపరింటెండెంట్ డి.శైలజ రాణి ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా, పాయకరావుపేట సెబ్ స్టేషన్ పరిధి పాయకరావుపేట మండలం, బోయపాడు గ్రామ సమీపంలో అక్రమ నాటు సారా తయారీకి ఉపయోగపడే బెల్లం పులుపు 1200 లీటర్ల ను ధ్వంసం చేసి ఒక కేసు నమోదు చేశారు. ఒక నిందితురాలు ను అరెస్టు చేసి, 6 లీటర్ల నాటు సారాను స్వాధీనం చేసుకుని ఒక కేసు నమోదు చేశారు. అలాగే నక్కపల్లి మండలం, రాజయ్యపేట గ్రామ సమీపంలో 900 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి ఒక కేసు నమోదు చేశారు. మొత్తం 3 కేసులు నమోదు చేసి, ఒక నిందితురాలు ను అరెస్ట్ చేసి, 2,100 లీటర్ల బెల్లం పులుపును ధ్వంసం చేసి, 6 లీటర్ల నాటు సారాను అనకాపల్లి జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో పోలీసులు స్వాధీన పరుచుకున్నారు. ఈ సందర్భంగా ఏ.ఈ.ఎస్ గ్రామస్తులతో మాట్లాడుతూ నాటుసారా నిర్మూలించేందుకు దాడులు నిర్వహిస్తామన్నారు. నాటు సారా తయారీ, అమ్మకం, అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడుతుందని ఈ సందర్భంగా తెలిపారు. ఇటువంటి అసాంఘిక కార్యక్రమాల వలన గ్రామాలకు చెడ్డ పేరు వస్తుందని మరియు శాంతిభద్రత సమస్యలు ఏర్పడుతుందని తెలిపారు. ఎవరైనా ఇటువంటి అక్రమ కార్యకలాపాలు పాల్పడితే సమాచారం తెలియజేయాలని, అటువంటి వారి సమాచారం గోప్యంగా ఉంచబడుతుందన్నారు.

ఈ దాడులలో అనకాపల్లి ఏ.ఈ.ఎస్ డి.శైలజ రాణి, అనకాపల్లి జిల్లా డి.టి.ఎఫ్ ఇన్స్పెక్టర్ షేక్ మీరా సాహెబ్, పాయకరావుపేట సెబ్ స్టేషన్ ఎస్సై పి.జాన్ ప్రసాద్, ఎలమంచిలి సెబ్ స్టేషన్ సిబ్బంది ఈ దాడుల్లో పాల్గొన్నారు.

వైసిపి పాలనలో రాష్ట్రం గంజాయి కేంద్రంగా మారింది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ పాలనలో విశాఖ జిల్లా గంజాయి కేంద్రంగా మారిందని అనకాపల్లి అసెంబ్లీ ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ, నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ విమర్శించారు. శనివారం అనకాపల్లి పట్టణం, జీవీఎంసీ 81వ వార్డు, కొణతాల సుబ్రమణ్యం కళ్యాణ మండపంలో పాత 16,17,20 మున్సిపల్ వార్డుల టీడీపీ- జనసేన-బీజేపీ శ్రేణులతో సమావేశం జరిగింది. టీడీపీ రాష్ట్ర బీసీ సాధికార కన్వీనర్ మళ్ళ సురేంద్ర అద్యక్షతన జరిగిన కాఫీ విత్ క్యాడర్ కార్యక్రమంలో మాజీ మంత్రి ఉమ్మడి అభ్యర్థి కొణతాల రామకృష్ణ మాజీ శాసనసభ్యులు నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జి పీలా గోవింద సత్యనారాయణ మాట్లాడుతూ జగన్ పాలనలో నియోజకవర్గానికి ఒక వీరప్పన్ తయారయ్యాడని, గంజాయి వంటి మత్తు పదార్థాల వ్యాపారాల్లో కొంతమంది వైసిపి నాయకులకు సంబంధాలు ఉన్నాయని విమర్శించారు. రాష్ట్రంలో ఈ దుష్ట పరిపాలన పోవాలంటే వచ్చే ఎన్నికల్లో జనసేన గ్లాస్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి విజయం చేకూర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్లమెంటు పార్టీ అధ్యక్షుడు బుద్ధ నాగ జగదీష్, లోక్ సత్తా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు భీశెట్టి బాబ్జీ, కే కే వి ఏ నారాయణ రావు, దూలం గోపీ, కొణతాల వెంకటరావు, బొద్దపు ప్రసాద్, పోలారపు త్రినాధ్, విల్లురి హరి, కొణతాల అప్పల రాజు, దొడ్డి జగదీష్, దాడి వీరవెంకట అప్పారావు, చదరం శివ అప్పారావు, కొణతాల రత్న కుమారి, ధనాల విష్ణు చౌదరీ, మారిశెట్టి శంకర రావు, పీలా రాముడు, పేతకంశెట్టి జగన్ మోహన్, మోహన్, కొణతాల సందీప్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ గౌరీ పరమేశ్వరుల ఊంజల సేవ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక గవరపాలెం శ్రీ గౌరీ పంచాయతన దేవస్థానంలో శుక్రవారం శ్రీ గౌరీ పరమేశ్వరుల 190వ ఊంజల సేవ కార్యక్రమం వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమము దేవాలయ అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ, పొందూరు సూర్య నారాయణ శాస్త్రి, శేషు, సాయి, వేదవిదులైన పండితులు నిర్వహించారు. ఈ ఊంజల సేవలో పాల్గొన్న కర్రి వీర వెంకట సత్యనారాయణ (సతీష్) మోహన్ లక్ష్మీ లావణ్య దంపతులు, కుటుంబ సభ్యులు, అతిథులు శ్రీ గౌరీ గీత మహిళా మండలి శ్రీ సత్తెమ్మ తల్లి దేవస్థానం మహిళా మండలి, శ్రీ గౌరీ పరమేశ్వరి అమృత వర్షిణి పెతకంశెట్టి సుజాత పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్, ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్, పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

అనకాపల్లిలో క్రైస్తవ సంఘాల రన్ ఫర్ జీసస్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): పట్టణంలో గుడ్ ఫ్రైడే, ఈస్టర్ పర్వదినాల సందర్భంగా శనివారం క్రైస్తవ సంఘాలు, యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ఆధ్వర్యంలో రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. పెద్ద సంఖ్యలో క్రైస్తవ సంఘాల నుంచి విశ్వాసులు, యవనస్తులు, పిల్లలు పాల్గొని భారీ ర్యాలీ నిర్వహించారు. సెంటినరీ బాప్టిస్ట్ చర్చి నుంచి నెహ్రూచౌక్, రింగ్ రోడ్, రైల్వే స్టేషన్ మీదుగా ఆర్టీసీ కాంప్లెక్స్ వరకు ప్ల కార్డులు, జెండాలు చేత పట్టుకొని ఆధ్యాత్మిక గీతాలను ఆలపిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆరాధన టీవీ అనకాపల్లి జిల్లా కన్వీనర్ రెవరెండ్ కే సన్నీ జేమ్స్ మాట్లాడుతూ ప్రపంచ మానవాళి రక్షణ కోసం యేసు క్రీస్తు తన ప్రాణాన్ని అర్పించి ముక్తిని ప్రసాదించారన్నారు. పొరుగువారికి ప్రేమను పంచడమే క్రైస్తవ సిద్ధాంతమని చెప్పారు. రన్ ఫర్ జీసస్ కార్యక్రమం ద్వారా దేవుని ప్రేమను వెల్లడి చేయడమే లక్ష్యమన్నారు. అలాగే యుపిఎఫ్ జిల్లా అధ్యక్షులు సిహెచ్ ప్రకాష్ మాట్లాడుతూ ప్రపంచ శాంతి కోసం క్రైస్తవ సమాజం ప్రార్థన పోరాటాలు చేస్తుందన్నారు. ప్రతి ఒక్కరూ ప్రేమ భావాలు కలిగి ఉండేందుకు సేవకులు కృషి చేస్తున్నారన్నారు. దేశం సుభిక్షంగా ఉండేందుకు క్రైస్తవ ప్రార్థన మందిరాల్లో నిత్య ప్రార్థనలు జరుగుతున్నాయని చెప్పారు. నశించిపోతున్న ఆత్మల రక్షణార్థమై భారము కలిగి క్రైస్తవ సమాజం ముందుకు సాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో యునైటెడ్ పాస్టర్స్ ఫెలోషిప్ ప్రతినిధులు బిషప్ క్రాంతి పాల్, దైవజనులు కెపిడిఆర్ ప్రసాద్, యేసు రత్నం, రాజబాబు, వినోద్ అబ్రహం, సెంటినరీ బాప్టిస్ట్ చర్చ్ ప్రతినిధులు జోసెఫ్, అబ్రహం, కసింకోట ప్రతినిధులు పీటర్ వైస్ మాన్, మంత్రి జయ రజిని తదితరులు పాల్గొన్నారు.

మెజార్టీ కోసమే మా ప్రచారం : వాసుపల్లి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జగనన్న ప్రభుత్వంలో జనమే మాతో ఉన్నారని ఇక మెజార్టీ కోసమే మా ప్రచారం రెట్టింపు ఉత్సాహంతో దక్షిణ నియోజకవర్గంలో కొనసాగుతుందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ అన్నారు. 35వ వార్డు వైసిపి అధ్యక్షుడు అలుపున కనక రెడ్డి, అదివిష్ణు రెడ్డి, వార్డు సుబ్రహ్మణ్యం ఆధ్వర్యంలో పండాపీధి, ప్రసాద్ గార్డెన్స్, చిన్న దుర్గాలమ్మ వీధి, వెలంపేట, మేదర వీధిలు నాలుగవ రోజు రెట్టింపు ఉత్సాహంతో ప్రచారం చేసారు. మహిళలు, స్థానికులు పూలమాలలు వేసి హారతులు ఇచ్చి ఘన స్వాగతం పలికారు. ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజార్టీ ఇవ్వాలని ప్రజలను అభ్యర్థించారు. ఆయా ప్రాంతాల్లో కులవృత్తులదారులని కలిసి వ్యాపారులు అడిగి తెలుసుకున్నారు. వారితో వెడురు పుల్లలతో తట్టలల్లుతూ కష్టం అడిగి తెలుసుకున్నారు. అలాగే రజకులతో మాట్లాడుతూ బట్టలు ఇస్త్రీ చేస్తూ వారితో మాట్లాడారు. జగనన్నను మళ్ళీ ముఖ్యమంత్రి చేయాలని, ఎమ్మెల్యేగా తనకి ఎంపీ అభ్యర్థిగా బొత్స ఝాన్సీని బలపరుస్తూ ఫ్యాన్ గుర్తుకి ఓటు వేయాలని కోరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ దక్షిణ ప్రజలకు సేవ చేసే నాయకుడే కావాలని, అది వాసుపల్లి మాత్రమేనని వారు చూపిస్తున్న ప్రేమ అభిమానానికి రుణపడి ఉంటామ అన్నారు. అన్ని వర్గాల ప్రజలు రాష్ట్రం సుభిక్షంగా ఉండాలంటే కూటమికి తగిన గుణపాఠం చెప్పి జగనన్నకు మరల ముఖ్యమంత్రిని చేయాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఓటర్లను అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో దక్షిణం నియోజకవర్గం నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రామనారాయణంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు

విజయనగరం, (విశాఖ సమాచారమ్): ప్రముఖ ఆధ్యాత్మిక పర్యాటక కేంద్రం రామనారాయణంలో దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ నేపథ్యంలో సీతాకోదండ రామస్వామికి, శ్రీదేవి, భూదేవి సమేత వైకుంఠ నారాయణునికి, శ్రీకృష్ణునికి పంచామృత అభిషేకాలు గావించారు. వేద మంత్రాల నడుమ దేవాలయం అర్చకులు చాణక్య, శ్రీహర్ష ప్రత్యేక పూజలు చేశారు.

నన్ను నా భూమిని రక్షించండి : గుహిక అవేదన

అనందపురం, (విశాఖ సమాచారమ్): అనందపురం మండలం చందక గ్రామంలో ఉన్న భూమి సర్వే నెంబర్ 67/9,10,11,12. లో ఉన్న 65 సెంట్లు భూమి వేరే వ్యక్తులు కబ్జాకు పాల్పుడుతున్నారని మీసాల శ్రీదేవి అవేదన వ్యక్తం చేశారు. కొన్నేళ్లగా ఈ స్థలము పై సాగు చేసుకుని జీవిస్తున్నామని ఇప్పుడు కొంతమంది వ్యక్తులు వచ్చి భూమి తనదేనంటూ దౌర్జన్యానికి పాల్పుడుతున్నారని ఆరోపణ చేస్తున్నారు. పదేపదే భూమి తనది అంటూ స్థలంలో కొచ్చి గొడవ చేస్తున్నారని, స్థానిక పోలీసులకు సమాచారం ఇచ్చినా చర్యలు తీసుకోవడం లేదని అంటున్నారు. వాళ్ల నుంచి ప్రాణహాని ఉందని ప్రధానమైన ఆరోపణ చేస్తున్నారు. ఇకనైనా స్థానిక పోలీసులు, రెవెన్యూ యంత్రాంగం వెంటనే స్పందించి న్యాయం చేయాలని బాధితులు కోరారు.

జిల్లాలో నేడు మన పోలింగ్ బూత్ - మన ఓటు కార్యక్రమం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఓటర్లను మరింత చైతన్యవంతం చేసేందుకు, వారి పోలింగ్ బూత్, ఇతర వివరాలు తెలియజేసేందుకు జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాల వద్ద లేదా జన సాంద్రత ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో మన పోలింగ్ బూత్ - మన ఓటు అనే పేరుతో ఆదివారం (మార్చి 31) ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి డా॥ ఎ. మల్లిఖార్జున శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. బీఎల్ఓలు (బూత్ లెవెల్ అధికారులు) అందుబాటులో ఉంటారని, ఓటర్లకు అన్ని రకాల వివరాలు తెలియజేస్తారని చెప్పారు. ఓటర్లందరూ ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఓటు హక్కును తప్పని సరిగా వినియోగించుకోవాలని తద్వారా ఓటింగ్ శాతం పెంపుదలకు సహకరించాలని సూచించారు.

వార్డు స్థాయిలో కేడర్‌ను బలోపేతం చేయాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో వార్డు స్థాయిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ క్యాడర్‌ను బలోపేతం చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి కె కె రాజు సూచించారు.

ఈ మేరకు జీవీఎంసీ తాటి చెట్లపాలెం 80 అడుగుల రహదారి వద్ద 45వ వార్డు కార్పొరేటర్ కంపా హనుక్,55వ వార్డు కార్పొరేటర్ శశికళ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 45, 55 వ వార్డు ఉమ్మడి వార్డు కార్యాలయాన్ని కేకే రాజు శనివారం ప్రారంభించారు.

అంతకుముందు పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండాను కేకే రాజు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కేకే రాజు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఉత్తరాంధ్ర ప్రజల సత్తాను చూపించాలని పిలుపునిచ్చారు. మహిళా సాధికారత సొలంబనకు పెద్దపీట వేసిన ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మళ్లీ ముఖ్యమంత్రిగా చేసుకునే బాధ్యత మనందరిపై ఉందన్నారు.

ఎన్నికల నేపథ్యంలో బిజెపి ఉత్తర నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి విష్ణుకుమార్ రాజు ఒక ఎజెండా లేకుండా వ్యవహరిస్తున్నారని 2014లో విజయం సాధించిన విష్ణు కుమార్ రాజు ప్రజల సమస్యలను గాలికి వదిలేసి 2019లో ఓటమి చవిచూసి కనుమరుగ య్యారన్నారు. గడిచిన ఐదేళ్లలో దర్శనం ఇవ్వని విష్ణుకుమార్ రాజు కరోనా లాంటి కష్ట కాలంలో సైతం ప్రజలను పట్టించుకోలేని విష్ణుకుమార్ రాజు ప్రస్తుతం ఎన్నికల పురస్కరించుకొని ప్రజలపై దొంగ ప్రేమ వెలగబోస్తున్నారని విమర్శించారు. ఉమ్మడి పార్టీల దత్తపుత్రుడిగా విష్ణుకుమార్ రాజు నిలుస్తారని ఎద్దేవా చేశారు.

1982 నాటి నుండి పరిష్కారంకాని సమస్యలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి పాలనలో పరిష్కరించి గలిగామని, అందుకు సంబంధించి చర్చకు సిద్ధమని కెకె రాజు స్పష్టం చేశారు. ఐక్యతతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జెండా రెపరెపలాడుతుందని అన్నారు.

75 సంవత్సరాల వయస్సు, 40ఏళ్ల అనుభవం ఉందంటున్న చంద్రబాబు టిడిపి 14 ఏళ్ల పాలనలో పారిశ్రామిక రంగాన్ని విస్మరించారని ఆరోపించారు. చంద్రబాబు నాటి నాయకులు ఆలోచన చేయలేని నూతన విధానాలను ముఖ్య మంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశ పెట్టడంతో పాటుగా చేసి చూపించారని అన్నారు.

తీర ప్రాంతాన్ని సద్వినియోగం చేసుకొని ఏకనామిక్ సృష్టికర్తగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి 937 కిలోమీటర్ల తీర ప్రాంతాన్ని ప్రతి 150 కిలోమీటర్లకి ఒక పోర్టు, 50 కిలోమీటర్లకి ఒక ఫిషింగ్ హార్బర్, 23 వేల ఐదు వందల ఎకరాలు సదలించి ఇచ్చాపురం నుంచి, చిత్తూరు నుంచి అనంతపురం వరకు ప్రభుత్వ భూములు సేకరించి కొత్త పారిశ్రామిక విధానాన్ని ప్రవేశపెట్టిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. చంద్రబాబుకు అమరావతి పై ఉన్న ప్రేమ విశాఖపై లేదని, ప్రజలు వాస్తవ పరిస్థితులను తెలుసుకునే స్థితిలోనే ఉన్నారని రానున్న ఎన్నికల్లో టిడిపికి ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల పరిశీలకులు బాణాల శ్రీనివాసరావు, చొక్కాకుల వెంకటరావులు మాట్లాడారు. కార్పొరేటర్లు అళ్ల లీలావతి శ్రీనివాస్, పెద్దింటి ఉషశ్రీ, వార్డ్ అధ్యక్షులు పైడి రమణ దుప్పలపూడి శ్రీనివాసరావు, రత్నాకర్, నాయకులు అళ్ల శివ గణేష్, శ్రీను, హరి పట్నాయక్, పైడి నాగరాజు, దుర్గా, నాయుడు, గంగా మహేష్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం ప్రభుత్వాల బాధ్యత : కామేశ్వరరావు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ప్రజా ఆరోగ్య వేదిక మరియు ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ సంయుక్తంగా రాజకీయ పార్టీలకు, ప్రజా ఆరోగ్యం ప్రభుత్వాల బాధ్యత అని బహిరంగ లేఖ రాయడం జరిగింది.

ఈ సందర్భంగా ప్రజా ఆరోగ్య వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి కామేశ్వరరావు మాట్లాడుతూ ఒక హక్కుగా పరిగణించి చట్టం చేయాలని ప్రతి రాజకీయ పార్టీకి విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే దేశ ప్రజలందరూ క్రమంతో బాధపడుతున్నారని, ప్రపంచ ఆరోగ్య సూచీలో భారతదేశం 111లో ఉందని, ఆరోగ్యానికి ఖర్చు పెట్టడంలో రోజురోజుకీ నిరుపేదలు పెరిగిపోతున్నారని, ముఖ్యంగా పొష్టికాహార లోపం, మంచి సీటి నదుపాయంతో రోగాలు ప్రబలుతున్నాయని, దీన్ని అరికట్టే బాధ్యత ప్రభుత్వంపై ఉందని తెలియజేశారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ రాష్ట్ర కమిటీ చంద్రమౌళి మాట్లాడుతూ ఆర్టికల్ 28 ప్రకారం ప్రజలందరూ ఆరోగ్యంగా జీవించే హక్కు ఉందని, దీన్ని ప్రభుత్వాలు విస్మరించడాయని ఆరోగ్యం అంటే శారీరికంతో పాటు మానసిక సామాజికంగా కూడా ఆరోగ్యంగా ఉండాలని దీనికి స్పష్టమైన ఆర్థిక విధానాలు లేక ఉద్యోగ భద్రత లేకపోవడమే కారణమవుతుందని తెలియజేశారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ కమిటీ జిల్లా కన్వీనర్ సుధాకర్ మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో కేటాయించిన బడ్జెట్ పెంచాలని ఆరోగ్య రంగంలో ఉద్యోగస్తులు అందరికీ పెర్మనెంట్ కేటగిరి గాని నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

అమ్మవారి ఆశీస్సులతో, జనబలమే సైన్యంగా ప్రచారం మొదలైంది

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జీవీఎంసీ 81వ వార్డు కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య రాంబాబు ఆధ్వర్యంలో శనివారం దానిరిగడ్డ రోడ్‌లో అనకాపల్లి ఎంపీ అభ్యర్థి డివ్యూటీ సీఎం బూడి ముత్యాల నాయుడు, అనకాపల్లి నియోజకవర్గ వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్, అనకాపల్లి ఎంపీ డాక్టర్ సత్యవతమ్మ గడవగడవకు ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ప్రచారంలో భాగంగా ఇంటింటికి వెళ్లి రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి చేస్తున్న అభివృద్ధి సంక్షేమ పథకాలు గురించి వివరిస్తూ తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే ఓటు వేసి మమ్మల్ని గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు.

ఈ సందర్భంగా ఎంపీ అభ్యర్థి బూడి ముత్యాల నాయుడు, ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిరుపేదల సొంతింటి కల నెరవేర్చారని, ఇచ్చిన హామీలన్నీ నెరవేర్చిన ఘనత సీఎం జగన్మోహన్ రెడ్డికి దక్కుతుందన్నారు. మళ్లీ సీఎం జగన్మోహన్ రెడ్డిని ముఖ్యమంత్రిగా చేయడానికి రాష్ట్ర ప్రజలు సిద్ధంగా ఉన్నారని అన్నారు. మే 13వ తారీఖున జరగబోయే ఎన్నికల్లో తమ రెండు ఓట్లను ఫ్యాన్ గుర్తుకే వేసి మమ్మల్ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ పీలా లక్ష్మీ సౌజన్య, పీలా రాంబాబు, వైఎస్ఆర్‌సిపి సీనియర్ నాయకులు మల్ల బల్లిబాబు అళ్ల నాగేశ్వరరావు, బొడ్డెటి జగన్, అనకాపల్లి నియోజకవర్గ జడ్పిటిసిలు, ఎంపీపీలు, ఎంపీటీసీలు, సర్పంచులు, మరియు 81వ వార్డు వైఎస్ఆర్‌సిపి నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు. అనంతరం అనకాపల్లి ఆరాధ్య దైవం, ఎంతో ప్రసిద్ధిగాంచిన శ్రీ నూకాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ కమిటీ సభ్యులు సాదర స్వాగతం పలికి ఘనంగా సత్కరించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

మళ్లీ జగనన్న ప్రభుత్వాన్ని కోరుకుంటున్నా 11వ వార్డు ప్రజలు

అరిలోవ, (విశాఖ సమాచారమ్): 4వ రోజు ఎన్నికల ప్రచారంలో నిర్వహించిన వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గొలగాని శ్రీనివాస్.

11వ వార్డు, అరిలోవ, బాలాజి నగర్ 59వ బూత్ పరిధిలో ఎన్నికల ప్రచారంలో భాగంగా గడపగడపకు వెళ్లి ప్రజలతో మమేకమై జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో జరిగిన అభివృద్ధి, అమలు చేసిన సంక్షేమ పథకాల గురించి ప్రజలకు వివరించి మళ్లీ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రజలు ఆశీర్వదించాలని కోరారు. కొద్దిరోజుల్లో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ తరపున ఎమ్మెల్యే అభ్యర్థిగా పోటీ చేయుచున్న ఎంపీ సత్యనారాయణకి మరియు విశాఖ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థిగా పోటీ చేయుచున్న బొత్స ఝాన్సీకి మీ మద్దతు తెలిపి మీ అమూల్యమైన ఓటును ఫ్యాన్ గుర్తుపై వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరడం జరిగింది.

కండువాలు వేసి బిజెపిలోకి పలువురిని ఆహ్వానించిన ఎంపీ అభ్యర్థి సీఎం రమేష్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి బీజేపీ పార్టీలో పలువురు కార్యకర్తలు చేరారు. సీనియర్ నాయకులు కొణతాల సూర్య సత్యనారాయణ, అప్పారావుల నేతృత్వంలో జల్లూరు అధ్యక్షులు ద్వారపురెడ్డి పరమేశ్వరావు ఆధ్వర్యంలో లక్ష్మీదేవిపేటకు చెందిన నాయకులు బిజెపిలో చేరారు. అనకాపల్లి పార్లమెంట్ బిజెపి ఉమ్మడి అభ్యర్థి సీఎం రమేష్ కండువాలు వేసి వారందరినీ పార్టీలోకి ఆహ్వానించారు.

కొణతాల వెంకట్, ఆడారి శ్రీనివాసరావు, కొణతాల సాయిరాం ప్రసాద్, బొడ్డేడ భువన సాయి, కోరుబిల్లి మోహన్, కొణతాల వంశీ, కొణతాల ఓమేష్, మళ్ళ గిరీష్, కాళ్ళ సురేష్, కొణతాల కనక, ఆడారి సాయి కృష్ణ, ఆకుల రాజుబాబు, వేపూరి వెంకట రమణ, తదితరులు చేరారు.

చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌ను సందర్శించిన మలసాల భరత్ కుమార్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): గుడ్ ఫ్రైడే సందర్భంగా స్థానిక రాజీవ్ ఇందిరా స్టేడియం సమీపంలోవున్న చర్చ్ ఆఫ్ క్రైస్ట్‌ను అనకాపల్లి వైసిపి ఎమ్మెల్యే అభ్యర్థి మలసాల భరత్ కుమార్ సందర్శించారు. అనంతరం చర్చ్ పాస్టర్ పండ్రాన తిమోతి అధ్వర్యంలో ఏర్పాటు అయిన ఆత్మీయ సమావేశంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం సంఘ సభ్యులు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. సందర్భంగా భరత్ కుమార్ మాట్లాడుతూ జరుగునున్న ఎన్నికల్లో వైసిపి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనకు సంఘార్థ మద్దతు ఇవ్వాలని కోరారు. ఫ్యాన్ గుర్తుపై తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో గంగుపాం నాగేశ్వరరావు, బొడ్డెడు శివ, అళ్ల నాగేశ్వరరావు, మణి, రామారావు, పైడికొండ, శంకరరావు, ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.

మండుటెండల్లో పెరిగిన కొండెక్కిన నిమ్మకాయ ధరలు

వేసవి తాపం రోజు రోజుకు పెరుగుతుండడంతో అదే స్థాయిలో నిమ్మకాయల ధరలు పెరుగుతున్నాయి. నిన్న మొన్నటి వరకు 20 రూపాయలకు అర డజను నిమ్మకాయలు దొరకగా, నేడు వాటి ధర రూ. 40కి పెరిగింది. వికిగా అయితే ఒక్కొటి పది రూపాయలు పలుకుతోంది. నిమ్మకాయల ఉత్పత్తి తగ్గడమే ఇందుకు కారణమని వ్యాపారులు చెబుతున్నారు. నిమ్మకాయలు అత్యధికంగా ఉత్పత్తి అయ్యే కర్ణాటకలో ఈసారి వాటి ఉత్పత్తి దాదాపు 40 శాతం మేర పడిపోయింది.

నెల రోజుల క్రితం హోలోసేల్ మార్కెట్‌లో పెద్ద సైజు నిమ్మకాయలు వెయ్యి రూ. 2 వేల ధర పలకగా, ప్రస్తుత వాటి ధర రూ. 7 వేలకు పైగా పలుకుతోంది. అంటే నెల రోజుల్లోనే ధర దాదాపు 350 శాతం పెరిగింది. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తెలంగాణలో ఎక్కువగా నిమ్మ సాగవుతుంది. ఏపీలో 7 లక్షలు, కర్ణాటకలో 3 లక్షలు, తెలంగాణలో 1.5 లక్షల టన్నుల దిగుబడి వస్తుంది. రైతులు పీటిని స్థానికంగా విక్రయించడంతో పాటు సూరత్, అహ్మదాబాద్, ఢిల్లీ, కోల్‌కతాతో పాటు చెన్నై మీదుగా విదేశాలకు కూడా ఎగుమతి చేస్తున్నారు. కానీ, ఈ ఏడాది వర్షాభావ పరిస్థితుల వల్ల దిగుబడి తగ్గడంతో స్థానికంగానే నిమ్మకాయలకు కరవు ఏర్పడింది. ఫలితంగా డిమాండ్ పెరిగి ఆ మేరకు ధరలు కూడా భారీగా పెరిగాయి. పీటి ధరలు ముమ్ముందు మరింత పెరిగే అవకాశం ఉందని వ్యాపారులు చెబుతున్నారు.

భార్య LIC ఉద్యోగి

ఆమె త్వరలోనే చనిపోబోతుందనీ తెలిసీ ఆమె ఒక చిత్రకారుడు దగ్గరికి వెళ్లి తన యొక్క చిత్రాన్ని గీయమంది.

అందులో తన మెడలో ఒక వజ్రాల హారం కూడా ఉండాలి అని అంది.

(ఆమెకు వజ్రాల హారం లేదు)

దానికి ఆ చిత్రకారుడు వజ్రాల హారం ఎందుకు అని అడిగాడు.

దానికి ఆవిడ నేను చనిపోయిన తర్వాత మావారు ఇంకొక పెళ్లి చేసుకుంటారు.

ఆ వచ్చిన ఇంకో భార్య నా చిత్రపటం చూస్తుంది. ఆ డైమండ్ నెక్లెస్ ఏమైందని అడుగుతుంది. వాళ్ళిద్దరి మధ్య గొడవ జరుగుతుంది. అప్పుడు అది చూసి నా ఆత్మ సంతృప్తి చెందుతుంది. అని అంది.

దీనినే "జీవన్ ఆనంద్ పాలసీ అంటారు"

పోలింగ్ రోజు టైమ్ మేనేజ్‌మెంట్ ముఖ్యం

విజయనగరం: ఎన్నిక జరిగే రోజు టైమ్ మేనేజ్‌మెంట్ చాలా ముఖ్యమని, ఉదయం నుంచే పోలింగ్ ప్రక్రియ వేగంగా జరిగిలా చూడాలని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి అన్నారు. ఒక్క తప్పు కూడా దొర్లకుండా, ఎటువంటి పొరపాటు చేయకుండా ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని, ఎక్కడా రీపోల్‌కు అవకాశం ఇవ్వకూడదని ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియ, విధులు, ఈవీఎంలు, వివి ప్యాట్ల పనితీరుపై ఏఓలతోపాటు ఏపివోలు కూడా సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బొబ్బిలి, గజపతినగరం నియోజకవర్గాల్లోని ప్రెసైడింగ్ అధికారులు, సహాయ ప్రెసైడింగ్ అధికారులకు అయా నియోజకవర్గ కేంద్రాల్లో శనివారం శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్నికల ప్రక్రియ, ఈవీఎంల పనితీరు, పివోలు, ఏపివోల విధులు, బాధ్యతలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఎన్నికల కమిషన్ రూపొందించిన వీడియోను ప్రదర్శించి అవగాహన కల్పించారు.

ఈ శిక్షణా కార్యక్రమాలను కలెక్టర్ నాగలక్ష్మి పరిశీలించారు. శిక్షణ తీరును, ఏఓలు, ఏపిఓల అవగాహనా స్థాయిని పరీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఎన్నికల కమిషన్ ఆదేశాలను తూ.చ. తప్పకుండా పాటించాలని అన్నారు. గత ఎన్నికలతో పోలిస్తే, ఈ సారి కొన్ని నిబంధనలు మారాయని, వాటిని దృష్టిలో ఉంచుకొని విధులు నిర్వహించాలని సూచించారు. ఏఓలకు అందరి విధులపైనా అవగాహన ఉండాలన్నారు. రీ పోలింగ్‌కు ఎక్కడా అవకాశం ఇవ్వకూడదని, ఎట్టి పరిస్థితి లోనూ తప్పులు, పొరపాట్లు జరగకూడదని స్పష్టం చేశారు. ఏమాత్రం పొరపాటు జరిగినా కఠిన చర్యలు ఉంటాయన్నారు. ఉదయం నుంచే పోలైనంత వరకు వేగంగా పోలింగ్ ప్రక్రియ జరపాలని సూచించారు. నెమ్మదిగా జరిగితే, ఆ తరువాత పలు సమస్యలు వస్తాయని, ప్రక్రియ ముగియడానికి కూడా ఆలస్యం అవుతుందని చెప్పారు. ఒక ఓటరు పోడియంలోకి వెళ్లి ఓటు వేయడానికి సుమారు 7 సెకండ్లు పడుతుందని, దానిని దృష్టిలో ఉంచుకొని ఇతర పనులను పూర్తి చేయాలని సూచించారు. ప్రతిచోటా పోలింగ్ కి 90 నిమిషాల ముందే తప్పనిసరిగా మాక్ పోల్ నిర్వహించాలని చెప్పారు. మాక్ పోల్ అనంతరం ఈవీఎంలు డిలీట్ చేయాలని, వివి ప్యాట్లు ఖాళీ దేసి సీల్ చేయాలని సూచించారు. ప్రతిచోటా మాక్ పోల్ నిర్వహణ తప్పనిసరి అని, అది జరగకపోతే పోలింగ్ రద్దయ్యే అవకాశం ఉందని స్పష్టం చేశారు. ఉదయం 5.45 కల్లా మాక్ పోలింగ్ పూర్తి కావాలని ఆదేశించారు.

ప్రతీ పోలింగ్ కేంద్రానికి ఏఓతో పాటు మరో నలుగురు సిబ్బందిని కేటాయిస్తామన్నారు. ఎక్కువ మంది ఓటర్లు ఉన్నచోట మాత్రమే అదనంగా మరొకరిని కేటాయించడం జరుగుతుందని తెలిపారు. కేవలం ప్రభుత్వ శాశ్వత ఉద్యోగులను మాత్రమే ఎన్నికల విధులకు వినియోగిస్తామని, కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ సిబ్బందిని నియమించబోమని చెప్పారు. పోలింగ్ ఏజెంట్లుగా ఉద్యోగులు, వాలంటీర్లు ఉండకూడదని చెప్పారు. సర్పంచులు, కౌన్సిలర్లు, కార్పొరేటర్లు, వార్డు సభ్యులు పోలింగ్ ఏజెంట్లుగా ఉండొచ్చిన, అయితే ఆ నియోజకవర్గ పరిధిలోనే వారి ఓటు ఉండాలని సూచించారు. విధి నిర్వహణ సమయంలో హ్యాండ్ బుక్, చేయాల్సిన, చేయకూడని జాబితా, చెక్ లిస్ట్ లను తమతో పాటు ఉంచుకోవాలన్నారు. ముందు రోజు రాత్రి తప్పనిసరిగా పోలింగ్ కేంద్రానికి చేరుకోవాలని, ఉదయం 5.30 కే మాక్ పోల్ జరుగుతుంది కాబట్టి, ముందురోజు రాత్రి బూత్ లో ఏర్పాట్లు పూర్తి చేసుకోవాలని సూచించారు. అందరికి మొత్తం మూడు విరతల్లో శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఏఓ లు పారం 17 సి, ఏఓ డైరీ, ఏఓ రిపోర్ట్, ఏఓ డిక్లరేషన్ లను తప్పులు లేకుండా, ఖచ్చితమైన వివరాలతో నింపాలని కోరారు. ఛాలెంజ్ ఓటు, టెండరు ఓటు గురించి కలెక్టర్ వివరించారు.

శిక్షణా కార్యక్రమాల్లో అసిస్టెంట్ కలెక్టర్ సహదిత్ వెంకట త్రివినాగ్, అర్డికిలు బి.సాయిశ్రీ, ఎంఎ సూర్యకళ, తహశీల్దార్లు, మాస్టర్ ట్రైనర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

పదవీ విరమణ చేసిన పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు సత్కారం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పోలీసు విభాగంలో పనిచేస్తూ పదవీ విరమణ పొందిన ఇద్దరు పోలీసు సిబ్బందికి ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం జిల్లా పోలీస్ కార్యాలయంలో శనివారం జరిగింది. జిల్లా ఎస్పీ కేపీ మురళీ కృష్ణపదవీ విరమణ పొందిన ఏ.ఆర్.ఎస్సై టి.అప్పారావు, చీడికాడ పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ జి ధనరాజులను ఎస్పీ ఘనంగా సత్కరించారు.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మురళీకృష్ణ మాట్లాడుతూ అన్ని ఉద్యోగాల్లో కల్లా పోలీసు ఉద్యోగం చాలా ఒత్తిడితో కూడుకున్నదన్నారు. ప్రజలకు నేరుగా సేవలు అందించడం పోలీసు ఉద్యోగంలోనే జరుగుతుందన్నారు. అలాంటి ఉద్యోగంలో మనం చేరడం చాలా గొప్ప అదృష్టంగా భావించాలన్నారు. కానిస్టేబుల్‌గా పోలీస్ శాఖలో ప్రవేశించి సుమారు 40 సంవత్సరాల పాటు విశేష సేవలు అందించి ఏ.ఆర్.ఎస్సైగా, హెచ్.సీ గా పదవీవిరమణ పొందడం అభినందనీయమన్నారు. సుదీర్ఘ కాలం పాటు పోలీస్ శాఖలో సేవలు అందించుటకు సహాయ సహకారాలు అందించిన వారి కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. పదవీ విరమణ తరువాత జీవితాన్ని ఆర్థిక క్రమశిక్షణతో, కుటుంబ సభ్యులతో సంతోషంగా ఆయురారోగ్యాలతో గడపాలని కాంక్షించారు. పదవీ విరమణ పొందినప్పటికీ జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడు మీకు అండగా ఉంటుందని, ఎటువంటి సమస్యలు ఉన్న నేరుగా వచ్చి కలవవచ్చునని ఎస్పీ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీలు బి.విజయ భాస్కర్, పి.సత్యనారాయణ రావు, ఎన్.బి డీఎస్పీ బి.అప్పా రావు, ఏ.ఆర్ డీఎస్పీ పి.నాగేశ్వరరావు, ఏ.ఓ బి.శారద, ఇన్స్పెక్టర్లు చంద్రశేఖర్, అప్పలనాయుడు, సతీష్, ఇతర అధికారులు సిబ్బంది పదవీ విరమణ పొందిన పోలీసు అధికారుల కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఏప్రిల్ 1 నుండి పది మూల్యాంకనం

పాడేరు, (విశాఖ సమాచారమ్): నేటి నుండి (1.4.24) జిల్లా కేంద్రంలో పది పరీక్షా పత్రాల మూల్యాంకనం ప్రారంభమవుతుందని జిల్లా విద్యాశాఖాధికారి పి. బ్రహ్మాజీ అన్నారు. స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలను సందర్శించారు. పది మూల్యాంకన ఏర్పాట్లను సహాయ సంచాలకులు వినయ్ మోహన్, ప్రభుత్వ పరీక్షల సహాయ కమీషనర్ శశి కుమార్ కలిసి ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఎం. విజయ సునీత వారి చొరవతో మొట్టమొదటి సారిగా జిల్లాలో పది మూల్యాంకన జరుగుతోందని చెప్పారు. రాష్ట్రంలో 25 జిల్లాలలో మూల్యాంకన ప్రక్రియ నిర్వహించడానికి ప్రభుత్వం నిర్దేశించిందని జిల్లా కలెక్టర్ అల్లూరి సీతారామ రాజు జిల్లాలో పది మూల్యాంక చేపట్టాలని కోరగా స్థానిక తలారిసింగి ప్రభుత్వ గిరిజన సంక్షేమ బాలుర ఆశ్రమ పాఠశాలలో ఏప్రిల్ 1వ తేదీ నుండి 8వ తేదీ వరకు ఐదు సబ్జెక్టుల పది జవాబు పత్రాల మూల్యాంకన చేయడం జరుగుతుందన్నారు. ఇక్కడ మూల్యాంకన నిర్వహించడానికి రెగ్యులర్ విద్యార్థులు, ప్రైవేటు విద్యార్థులకు సంబంధించిన 90 వేల జవాబు పత్రాలను కేటాయించారని చెప్పారు. మూల్యాంకున కు 520 మంది ఉపాధ్యాయులను, సిబ్బందిని కేటాయించారని పేర్కొన్నారు. వేసవిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర ప్రభుత్వ పరీక్షల విభాగం సంచాలకులు వారి ఆదేశాల మేరకు మూల్యాంకన కేంద్రంలో తాగునీరు సదుపాయాలు, వైద్య సౌకర్యం ఏర్పాటు చేసామని స్పష్టం చేసారు. మూల్యాంకన కేంద్రం వద్ద పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసామని చెప్పారు. పాఠదర్శకంగా మూల్యాంకన నిర్వహిస్తామని అన్నారు.

సిఎం రమేష్ వ్యాఖ్యలు హాస్యాస్పదం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ కానివ్వమని, పరిశ్రమకు అవసరమైన సొంత గనులు, నిధులు రప్పించి అధునీకరించి ఉపాధి కల్పిస్తామని, మూసివేసిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని, ప్రతి నియోజకవర్గంలో పరిశ్రమలు నిర్మిస్తామని అనకాపల్లిలో జరిగిన సభలో బిజెపి ఎంపి అభ్యర్థి సిఎం రమేష్ ప్రకటించడం చాలా హాస్యాస్పదంగా ఉందని సిఎం అనకాపల్లి జిల్లా కమిటీ భావిస్తోంది అన్నారు.

గత పదేళ్ళుగా ఎంపి గా వుండి మీరు చేసిందేమిటి? విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరిస్తామని కేంద్ర బిజెపి ప్రభుత్వం చెబుతుంటే దానిని ఆపడంలో మీ పాత్ర ఏమిటి? ఈ పదేళ్ళలో మీరు అధికారంలో వుండి ప్లాంట్ పరిరక్షణకు, సొంత గనులు కేటాయించడానికి, వర్కింగ్ క్యాపిటల్‌ను ఇప్పించడంలో మీరు ఎందుకు కృషి చేయలేదు? ప్లాంట్ ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా సుదీర్ఘకాలంగా కార్మికులు, ప్రజలు చేపడుతున్న పోరాటానికి సంప్రీభావం కాని ప్రైవేటీకరణ నిలిపివేయడానికి జోక్యం చేసుకోని సిఎం రమేష్ ఎన్నికలు ముందుకు వచ్చేసరికి స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేస్తామని మాట్లాడడం అంటే ప్రజలను మోసం చేయడమే. ఉత్తరాంధ్ర వాసులకు చదువురాదు, చక్కగా మాట్లాడలేరని భాషను ఉటంకిస్తూ నన్ను గెలిస్తే చక్కగా మాట్లాడతానని అహేలన చేసే విధంగా వ్యాక్యలు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రతి ఏడాది 2 కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని వాగ్దాన భంగం చేసి మోడీ యువతను మోసం చేశారు. ఇప్పుడు అనకాపల్లి ఎంపిగా గెలిపిస్తే ప్రతి నియోజక వర్గంలో పరిశ్రమలు ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పిస్తామని, అనలు షుగర్ ఫ్యాక్టరీలు మూతపడడానికి కారణం కేంద్ర బిజెపి ప్రభుత్వ విధానమేనని తెలియదా? ఇప్పుడు మరలా మూసి వేసిన షుగర్ ఫ్యాక్టరీలను తెరిపిస్తామని కళ్లబొల్లి కబురు చెప్ప దాన్ని ప్రజలు ఎవ్వరూ విశ్వసించరు.

కేంద్ర బిజెపి ప్రభుత్వం గత పదేళ్ళ నుండి ఆంధ్ర రాష్ట్రానికి, ఉత్తరాంధ్రకు ముఖ్యంగా ఉమ్మడి విశాఖపట్నం ప్రజలకు తీవ్ర ద్రోహం చేసింది. విశాఖ మెట్రో రైలుకు అతిగతిలేదు. రైల్వేజోన్ ఇవ్వకుండా కుంటిసాకులు చెబుతుంది. గంగవరం పోర్టు అదానికి అప్ప జెప్పడంలో కేంద్ర బిజెపి కీలకంగా వ్యవహరించింది. ఉత్తరాంధ్రకు ఇవ్వాల్సిన ప్రత్యేక ప్యాకేజ్ ఇవ్వకుండా అన్యాయం చేసింది. పోలవరం ప్రాజెక్టు నిధులు కేటాయించలేదు. ఉత్తరాంధ్ర జీవనాడిగా పేరొందిన సుజల స్రవంతి ప్రాజెక్టు నేటికి పూర్తికాలేదు. విభజన చట్టంలో పేర్కొన్న ఏ అంశాన్ని అమలు చేయకుండా ద్రోహం చేసింది. కడప స్టీల్‌ప్లాంట్ కోసం, విభజన హామీలకు కోసం పోరాటం చేశానన్న ఈ పెద్ద మనిషి ఈ దేశ్ఠ కాలంలో రాజ్యసభ సభ్యుడుగా బిజెపి ప్రభుత్వంలో వుండి ఏ ఒక్క అంశంపై కూడా ఎందుకు మాట్లాడలేదు? ఇప్పుడు ఇంత హఠాత్తుగా అనకాపల్లిపై ప్రేమ చూపించడమంటే తమ రాజకీయ ప్రయోజనాలకు తప్ప ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కాదనేది స్పష్టం. అనకాపల్లి ప్రాంతంలో లక్షల కొట్టు విలువ చేసే భూములు, సహజ వనరులున్నాయి. వీటన్నింటిని కొల్లగొడ్డానికి వీరు వస్తున్నారు తప్ప ఈ ప్రాంత అభివృద్ధి కోసం కాదనేది ప్రజలందరూ అర్థం చేసుకోవాలని సిఎం కోరుకుంది. ఆంధ్ర రాష్ట్రానికి అన్నింటా అన్యాయం చేసిన బిజెపితో జతకట్టిన తెలుగుదేశం, జనసేన పార్టీలకు ఎన్నికల్లో ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని సిఎం హెచ్చరిస్తుంది అని తెలిపారు.

40మంది టీడీపి మరియు జనసేన పార్టీ నుంచి వైఎస్సార్సీపీ పార్టీలోకి చేరికలు

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం మండలం అడ్డూరుగ్రామం నుంచి టీడీపి మరియు జనసేన పార్టీ నుంచి వైఎస్సార్సీపీ పార్టి లోకి చేరిన ఎలమంచిలి పెద్ద రమణ, ఎలమంచిలి చిన్న రమణ, ఎలమంచిలి సన్ని బాబు, బొడ్డేటి హరిష్, జోగా వెంకటరమణ, సానబోయిన మహాలక్ష్మి నాయుడు, నమ్మి రమణ, పోరా అప్పలనాయుడు, శరగడం కాశి, సానబోయిన నాయుడు, మామిడి చిన్న దాలినాయుడు, క్రిను, నాయుడు మరియు 40 మంది కుటుంబ సభ్యుల టీడీపి మరియు జనసేన పార్టి నుంచి వైఎస్సార్సీపీ పార్టి లోకి చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అభివృద్ధి జరగాలంటే అది వైయస్సార్ పార్టీతోనే జరుగుతుందని అన్నారు. తదనంతరం శాసన సభ్యులైనా కరణం ధర్మ శ్రీ చేతుల మీదుగా వైయస్సార్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు

ఈ కార్యక్రమంలో శరగడం సిమ్ము నాయుడు, బోరా రమేష్, ఎలమంచిలి క్రిను మరియు వైఎస్ఆర్పిసి నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

Sugar Free Fitearly | నడివయస్సులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిశితమైన "ఫిట్ ఎర్లీ" విశిష్ఠానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరీక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించుకోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED ® HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

యువత, పట్టణ ప్రాంత ప్రజలు ఓటు వేసేందుకు ముందుకురావాలి

విజయనగరం: పట్టణ ప్రాంతాల్లో ఓటుహక్కు వినియోగించుకుంటున్న వారి శాతం తక్కువగా వుంటోందని, దీనితో పాటు యువత కూడా ఓటు వేసేందుకు ఆసక్తి చూపడం లేదని యీ వర్గాల వారు వచ్చే సాధారణ ఎన్నికల్లో పెద్ద ఎత్తున ముందుకు వచ్చి తమ ఓటుహక్కు వినియోగించుకోవాలని జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్ విజ్ఞప్తి చేశారు. నగరంలోని యువ ఓటర్లు, పట్టణ ప్రజలకు ఓటుహక్కు వినియోగించుకోవలసిన ఆవశ్యకతపై అవగాహన కల్పించే నిమిత్తం ఎన్నికల సంఘం ఆధ్వర్యంలో స్వీప్ కార్యక్రమంలో భాగంగా శనివారం నిర్వహించిన రెండు కిలోమీటర్ల పరుగులో జె.సి. పాల్గొన్నారు. స్థానిక కోట జంక్షన్ నుంచి ప్రారంభమై రాజీవ్ స్టేడియం వరకు జరిగిన పరుగులో ట్రైనీ సహాయ కలెక్టర్ బి.సహాదిత్ వెంకట్ త్రివినాగ్, మునిసిపల్ కమిషనర్ ఎం.ఎం.నాయుడు, హౌసింగ్ పి.డి. శ్రీనివాస్, డి.ఎస్.డి.ఓ. వెంకటేశ్వర రావు, నెహ్రూయువ కేంద్రం అధికారి ఉజ్వల్, నగర యువత, ఎన్.సి.సి. క్యాడెట్లు క్రీడాకారులు ఈ పరుగులో పాల్గొన్నారు.

ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ మనదేశంలో యువత అధికంగా వున్నారని, ముఖ్యంగా కొత్తగా ఓటరుగా నమోదైన యువత ఓటు విలువ తెలుసుకొని దానిని వినియోగించు కోవడం ద్వారా దేశ ప్రజాస్వామ్య ప్రక్రియలో భాగస్వాములు కావాలన్నారు. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్య దేశమైన భారత్‌లో సార్వత్రిక ఎన్నికలు ఒక పెద్ద పండుగ వంటివని, ఇందులో ప్రతిఒక్కరూ పాల్గొనాల్సి వుందన్నారు. అందరి భాగస్వామ్యంతోనే ప్రజాస్వామ్యం పరిపుష్టమవుతుందన్నారు.

విశాఖ యువకుడికి రూ. కోటి స్కాలర్‌షిప్‌తో ఎంబీఏ సీట్ ఆఫర్ చేసిన స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ

క్రమశిక్షణతో ఉంటూ కష్టపడి చదువుకునే విద్యార్థులకు ఎలాంటి భవిష్యత్ ఉంటుందో పెద్దలు అనేక సార్లు చెప్తుంటే వినేవాళ్ళం. అలాంటి కథే ఇది. మనలానే, మన మధ్యలోనే ఉంటూ కష్టపడి చదువుతూ క్రమశిక్షణతో అత్యున్నత స్థాయికి ఎదిగిన ఈ విద్యార్థి కథ నేటితరం యువతకు స్ఫూర్తి దాయకం.

విశాఖ నగరానికి చెందిన ఒబిలిశెట్టి శ్రీరామ్ వరుణ్ అరుదైన ఘనత సాధించాడు. అమెరికాలోని ప్రతిష్ఠాత్మక స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో చోటు దక్కించుకున్నాడు. గ్రాడ్యుయేట్ స్కూల్ ఆఫ్ బిజినెస్‌లో ఎంబీఏ స్థానాన్ని సాధించాడు. అంతేకాదు కోటి రూపాయల ఉపకార వేతనాన్ని కూడా పొందాడు. ఈ విషయాన్ని సగర్వంగా చెప్పారు శ్రీరామ్. అమెరికాలోని ఐవీ లీగ్ యూనివర్సిటీలో కూడా తనకు సీటు లభించిందని, అదే సమయంలో స్టాన్ ఫోర్డ్ వర్సిటీలో సీట్ రావడంతో అందులోనే చేరాలని నిర్ణయించుకున్నట్టు శ్రీరామ్ వరుణ్ తెలిపారు. దేశంలో చాలా తక్కువ మందికే స్కాలర్‌షిప్‌తో కూడిన సీటు లభిస్తుందని, రాష్ట్రం నుంచి తనకు ఈ అవకాశం లభించిందని శ్రీరామ్ వివరించారు.

తల్లి తండ్రులు ఇద్దరూ డాక్టర్‌లే

ఇంతటి ఘనత సాధించిన శ్రీరామ్ వరుణ్ తల్లిదండ్రులు ఎవరా అంటూ పెద్ద ఎత్తున సెర్చ్ ప్రారంభం అయింది. తండ్రి డాక్టర్ వి.రాజ్‌కమల్ ప్రస్తుతం విజయవాడ సిద్ధార్థ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో శస్త్ర చికిత్స విభాగ ప్రొఫెసర్‌గా పనిచేస్తున్నారు. వరుణ్ తల్లి డాక్టర్ సొదామిని. ఈమె ప్రస్తుతం విశాఖలో ప్రముఖ గైనకాలజిస్టుగా ప్రాక్టీస్ చేస్తున్నారు.

మొదటి నుంచి మెరిట్ స్టూడెంట్

శ్రీరామ్ వరుణ్ చిన్నవాటి నుంచీ మెరిట్ స్టూడెంట్. 10వ తరగతిలో A ప్లస్ గ్రేడ్ సాధించిన వరుణ్ ఇంటర్మీడియట్‌లో 983 మార్కులతో స్టేట్ ర్యాంకర్‌గా నిలబడ్డారు. అనంతరం ఐఐటీ జేఈఈ అడ్వాన్సుడ్‌లో ఆల్ ఇండియా 178వ ర్యాంకు సాధించి కాన్పూర్ ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ పూర్తి చేశారు. అనంతరం క్యాంపస్ ఇంటర్వ్యూలో సౌత్ కొరియాకు చెందిన సామ్‌సంగ్ సంస్థలో రీసెర్చ్ ఇంజినీరుగా ఎంపికయ్యారు. ప్రస్తుతం వరుణ్ వార్షిక వేతనం 1.25కోట్ల రూపాయలు. తాజాగా స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీలో ఎంబీఏ సీటును స్కాలర్‌షిప్‌తో దక్కించుకోవడంతో ఉన్నత చదువులకు బయల్దేరి అమెరికా వెళ్తున్నట్లు శ్రీరామ్ వరుణ్ కుటుంబ సభ్యులు తెలిపారు.

చోడవరంలో టీడీపీ ఎన్నికల ప్రచారం

చోడవరం, (విశాఖ సమాచారమ్): చోడవరం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థి కే ఎస్ ఎన్ ఎస్ రాజు ప్రచారం జోరు పెంచారు. శనివారం చోడవరం మండలం వెలమ వీధిలో ఇంటింటి ప్రచారం చేశారు. తెలుగుదేశం సూపర్ సిక్స్ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర తెలుగు రైతు ఉపాధ్యక్షులు గూనూరు మల్లు నాయుడు, పెదబాబు, తెలుగుదేశం, జనసేన, బిజెపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు

ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీకి నేడే ఆఖరు

రాత్రి 11 గంటల వరకు అన్ని సౌకర్యం కేంద్రాలు పని చేస్తాయి

జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వుల మేరకు జీవీఎంసీ పరిధిలోని ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుపై వడ్డీ మాఫీ మార్చి 31వ తేది (ఆదివారం)తో ముగుస్తుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ శనివారం పత్రికా ప్రకటన ద్వారా ఆస్తి పన్నుదారులకు తెలియజేశారు. ప్రభుత్వ ఉత్తర్వులు అనుసరించి 2023-24 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించిన ఆస్తి, ఖాళీ స్థలాలపై మొత్తం పన్నులను బకాయిలతో 2024 మార్చి 31వ తేది లోగా ఒకేసారి చెల్లించిన యెడల వాటిపై విధించిన వడ్డీనీ మాఫీ పొందవచ్చునని కమిషనర్ తెలిపారు. కావున విశాఖ నగర పరిధిలోని ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపుదారులకు ప్రభుత్వం కల్పించిన ఈ సదవకాశం నేటితో గడువు పూర్తి అగుచున్నదని కమిషనర్ తెలియజేశారు.

ఆస్తి, ఖాళీ స్థలాల పన్నుదారులు ఈ క్రింద పొందుపరిచిన పద్ధతులు / మార్గాల ద్వారా ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులను చెల్లించవచ్చునన్నారు.

ఆన్ లైన్ gvmc.gov.in -- property tax -- bharat QR code ద్వారా, జివిఎంసి అన్ని సౌకర్యం కేంద్రములలో నగదు/డి.డి మరియు డెబిట్/క్రెడిట్ కార్డుల ద్వారా.

ఐ.డి.బి.ఐ బ్యాంకు, సిరిపురం బ్రాంచ్ / ఐ.సి.ఐ.సి.ఐ ద్వారకానగర్ బ్రాంచ్ / పంజాబ్ నేషనల్ బ్యాంకు, మధురావాడ బ్రాంచ్ / యాక్సిస్ బ్యాంకు, రాం నగర్ బ్రాంచ్ లలో నగదు / డి.డి మరియు డెబిట్ / క్రెడిట్ కార్డుల ద్వారా.

వార్డు సచివాలయములలో నగదు / డి.డి మరియు డెబిట్ / క్రెడిట్ కార్డుల ద్వారా చెల్లించవచ్చునన్నారు.

కావున ఆస్తి పన్ను చెల్లింపుదారుల సౌకర్యార్థం జివిఎంసి ప్రధాన కార్యలయం మరియు అన్ని జోనల్ కార్యాలయములలో గల సౌకర్యం కేంద్రాలు తేది 31.03.2024 ఆదివారం ఉ.గం.7.00 ల నుండి రా.గం.11.00ల వరకు పని చేస్తాయన్నారు. ఆస్తి, ఖాళీ స్థలాల పన్నులు వడ్డీ మాఫీతో ఒకేసారి చెల్లింపునకు ఒక రోజు మాత్రమే గడువు వున్నందున ఈ సదావకాశన్ని ఆస్తి, ఖాళీ స్థలాల పన్ను చెల్లింపుదారులు వినియోగించుకోవాలని కమీషనర్ విజ్ఞప్తి చేసారు.

33 EXPERIENCE SANGHAMITHRA BUILDING DOCTOR ISO CERTIFIED COMPANY
ROOT TREATMENT SPECIALIST
పొంచివున్న ప్రమాదం / ఇలా చేస్తే ఇంకా ప్రమాదం

★ మీ అపార్టుమెంట్ భీమ్స్/ కాలమ్స్/ స్లాబ్ లకి, చెమ్మలు, మచ్చలు ఉంటే ఆ బిల్డింగ్ కి ఆధారమైన ఇనుపరాడ్లు త్రుప్పు పట్టి బిల్డింగ్ పడిపోవడానికి ఆస్కారం ఉంటుంది గనుక ఫాల్ సీలింగ్ ఉన్న ప్రతీ ఇంటి వారు ఒక్కసారి మీ ఫాల్ సీలింగ్ లోపల ఎలా ఉందో చెక్‌చెయించుకోండి.

మీ అపార్టుమెంట్ ఫాల్ సీలింగ్ లోపల పొంచి ఉన్న ప్రమాదం

★ 33 సం॥రా ల అనుభవం గల ISO సర్టిఫైడ్ కల్గిన మా సంఘమిత్ర బిల్డింగ్ డాక్టర్ మీ బిల్డింగ్ రిపేర్లకి స్పెషల్ కెమికల్ ఫార్ములా తో రూట్ ట్రీట్‌మెంట్ చేసి శాశ్వత పరిష్కారం చూపగలరు.

☆ అన్ని రకాల వాటర్ ట్యాంక్స్‌కి నాచు పట్టకుండా లీక్‌లు రాకుండా బాత్రూం సీపేజ్ లీక్స్, స్లాబ్ క్రాక్స్ & జాయింట్ లీక్స్, కబోర్డ్‌లో చెమ్మలు, మచ్చలు, పొక్కుతున్న గోడలకి, రెయిన్ వాటర్ లీక్‌లకి మొదలగున్న వాటికి స్పెషల్ ట్రీట్‌మెంట్ కలదు.

★ చొకగా పనిచేస్తున్నారని అనుభవం, క్వాలిటీ లేని వారితో పడే పడే రిపేర్లు చేయిస్తే అది ఇంకా ప్రమాదం.
లాంగ్ టైం & లైఫ్ టైం గ్యారంటీ కొరకు
Call to Building Doctor
93 93 900 900

★ మీ బిల్డింగ్ స్లాబ్‌లకి మా సంఘమిత్ర స్పెషల్ కెమికల్ 2 in 1 ఫార్ములా తో హీట్ ప్రూఫ్ & లీక్ ప్రూఫ్ ట్రీట్‌మెంట్ చేయిస్తే ఎండాకాలంలో వేడి దిగకుండా పగుళ్ళు రాకుండా మరియు వర్షాకాలంలో స్లాబ్ లీక్స్ అవ్వకుండా, నాచు పట్టకుండా ఉంటుంది.

మీ స్లాబ్‌కి ఎండాకాలంలో హీట్ ప్రూఫ్ ట్రీట్‌మెంట్
మీ ఫాల్ సీలింగ్ లోపల ఒక్కసారి చెక్కుకోండి

H.O : SEETHAMMADHARA, B.O : AKKAYYAPALEM B.O : PENDURTHI
93 93 200 200, 93 93 900 900 www.societyheros.org
ONE TIME TREATMENT LIFE TIME SETTLEMENT
ALL TYPES OF WATER PROOFING WORKS AND CONSULTANCY
SANGHAMITHRA GROUP OF SERVICES

రండి! దర్శించండి!! తరించండి!!!

శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరం
మొగలిచెర్ల - నెల్లూరు జిల్లా

లింగసముద్రం మండలం, మొగలిచెర్ల గ్రామము లో సిద్ధిపొందిన అవధూత
శ్రీదత్తాత్రేయస్వామి వారి మాలధారణ
(మండలదీక్ష)
2024 ఏప్రిల్ నెల 1,2,3 తేదిలలో మండల దీక్ష మరియు
అర్ధ మండల దీక్ష 2024 ఏప్రిల్ నెల 21, 22 తేదిలలో
శ్రీ దత్తాత్రేయ స్వామి మందిరము వద్ద ఇవ్వబడును.
భక్తులెల్లరు శ్రీ దత్తాత్రేయ స్వామి మండల దీక్ష తీసుకొని శ్రీస్వామివారి కృపకు పాత్రులు కాగలరు.
కలశ మహోత్సవం మే నెల 18 వతేది శనివారం జరుగును. మే నెల 19 ఆదివారం రాత్రి కి
శ్రీదత్తాత్రేయ స్వామి వారి తిరునాళ్ళ సందర్భంగా దత్తదీక్ష స్వాములచే పండరిభజన
అగ్ని గుండ ప్రవేశం మరియు దీక్ష విరమణ జరుగును.
గమనిక : మండలదీక్ష తీసుకొను భక్తులకు దీక్షమాలలు శ్రీదత్తాత్రేయ స్వామి వారి సమాధి వద్ద పూజచేసిన పిదప ఆ మాలలచే దీక్ష ఇవ్వబడును.
వివరములకు : వ్యవస్థాపక ధర్మకర్త , శ్రీదత్తాత్రేయ స్వామి మందిరము
99 08 97 36 99 99 48 74 28 65

నారాయణ్ సేవా సంస్థాన్
నర్ సేవా నారాయణ్ సేవ
యొక్క సంయుక్త ఆధ్వర్యంలో
డిసేబుల్డ్ స్క్రీనింగ్ - సెలక్షన్ మరియు
ఆపరేషన్ కోసం నారాయణ్ లింబ్ (కృత్రిమ అవయవాలు)
మరియు క్యాలిపర్ కొలత శిబిరం

తేది : 07-ఏప్రిల్ 2024, ఆదివారం ఉ | 10.00AM నుండి 4.00PM వరకు
స్థలం : విశ్వనాధ్ కన్వెన్షన్, కళావాణి ఆడిటోరియం, పోర్ట్ స్టేడియం, అక్కయ్య పాలెం, విశాఖపట్నం- (ఆంధ్ర ప్రదేశ్)

క్యాంపింగ్ సేవలు :
- క్లబ్ ఫుట్ మరియు సరిబ్రల్ పాల్సీతో బాధపడుతున్న వికలాంగులను డాక్టర్ పరీక్షించిన తర్వాత ఆపరేషన్‌కోసం ఎంపిక చేస్తారు.
- శిబిరంలో జన్మత : వికలాంగులకు ఉచితంగా పరీక్షలు నిర్వహిస్తారు మరియు వికలాంగ సోదరులు, సోదరీమణులు, ఆర్థులైతే, ఆపరేషన్‌కోసం ఉదయపూర్కు పంపబడుతారు.
- ప్రమాదవశాత్తు అవయవాలు కోల్పోయిన, కాళ్ళు లేని వికలాంగులైన సోదరులు, శిబిరంలో కృత్రిమ అవయావలు కోసం కొలతలు తీసుకుంటారు.
- శిబిరంలో, వికలాంగ సోదరలు మరియు సోదరీమణులు తమ ఆధార్ కార్డ్ ఫొటోకాఫీ మరియు 2 ఫొటోలు, వికలాంగలుల సదరం సర్టిఫికెట్ తీసుకురావాలి.

దరఖాస్తుదారుల
కైలాష్ 'మానవ్' వ్యవస్థాపకుడు & ఛైర్మన్ నారాయణ్ సేవా సంస్థాన్
ప్రశాంత్ అగర్వాల్ అధ్యక్షుడు నారాయణ్ సేవా సంస్థాన్
రిజిష్ట్రేన్ కోసం సంప్రదించించ వలసిన నెంబర్స్
040-24743188, 9573938038
www.narayanseva.org | info@narayanseva.org | +91 294 662 2222 | +91 7023509999
ఈ శిబిరంలో, అధిక సంఖ్యలో దివ్యంగా సోదరులు మరియు సోదరీమణులందరూ పాల్గొని శిబిరం యొక్క ప్రయోజనాలను పొందగలరు.

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676